# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 08-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:140 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరు

ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరుఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) కీలక నిర్ణయం తీసుకుంది. తమ కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే పూర్తి అధికారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు అప్పగిస్తూ గురువారం నాడు ఏకగ్రీవంగా తీర్మానించింది.




### నేటి నుంచి మూడు రోజులు

# వర్షాలు

- 3 రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి
- రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, వనపర్తి, గద్వాల జిల్లాల్లో వానలు



హైదరాబాద్,ఆగస్టు07,(నిజం చెపుతాం) తెలంగాణలో ఇవాళ్టి నుంచి మూడు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం బుధవారం తెలిపింది. ఈ రోజు రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్.. రేపు నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారబాద్, నారాయణపేట, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడతాయని వెల్లడించింది. అలాగే ఎల్లుండి నాగర్‌కర్నూల్, నిజామాబాద్, నిర్మల్, కుమురం భీమ్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

### దేశ రైతుల ప్రయోజనాల విషయంలో

# రాజీపడేది లేదు

## అమెరికాకు ప్రధాని మోదీ గట్టి కౌంటర్

- భారత ఎగుమతులపై మరో 25 శాతం సుంకం పెంచిన అమెరికా
- రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న ప్రధాని మోదీ
- దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉందన్న ప్రధాని

న్యూఢిల్లీ,ఆగస్టు07,(నిజం చెపుతాం) దేశ రైతుల ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని, వారి కోసం ఎంతటి మూల్యం చెల్లించడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసిన మరుసటి రోజే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నందుకు ప్రతీకార చర్యగా భారత ఎగుమతులపై అమెరికా బుధవారం అదనంగా 25 శాతం సుంకాన్ని విధించిన విషయం తెలిసిందే. గత నెల 20న విధించిన 25 శాతంతో కలిపి ఇప్పుడు మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన ఎం.ఎస్. స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడారు. "రైతులు, పశు పోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలే మాకు అత్యంత ప్రాధాన్యం. ఈ విషయంలో భారత్ ఎన్నటికీ రాజీపడదు. ఇందుకోసం నేను వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలుసు. అయినా నేను సిద్ధంగా ఉన్నాను. దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉంది" అని ఆయన తేల్చిచెప్పారు.అమెరికా చర్యపై భారత విదేశాంగ



శాఖ కూడా తీవ్రంగా స్పందించింది. రష్యా చమురు దిగుమతుల విషయంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం "అన్యాయమైన, అహేతుకమైన చర్య" అని పేర్కొంది. దేశ ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసింది. 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకునే తమ దిగుమతులు ఉంటాయని తెలిపింది.

### ఉప రాష్ట్రపతి ఎన్నికకు

# నోటిఫికేషన్ జారీ

## నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 తుది గడువు

- సెప్టెంబర్ 9న ఎన్నికలు, అదే రోజు ఓట్ల లెక్కింపు
- 25న నామినేషన్ల ఉపసంహరణ




న్యూఢిల్లీ,ఆగస్టు07,(నిజం చెపుతాం) ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9న ఎన్నికలు నిర్వహించనున్నట్టు చెబుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ రోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 21న చివరి తేదీగా ప్రకటించింది. 22న నామినేషన్ల పరిశీలన, 25న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుందని ఈసీ పేర్కొంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ జులై 21న ఆరోగ్య కారణాలతో ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఈ పదవి ఖాళీ అయింది. ఆయన పదవీకాలం వాస్తవానికి ఆగస్టు 2027 వరకు ఉంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం మధ్యంతర ఎన్నికల ద్వారా ఎన్నికైన వ్యక్తికి పూర్తి ఐదేళ్ల పదవీకాలం ఉంటుంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం పార్లమెంటులోని ఉభయ సభల (లోక్‌సభ, రాజ్యసభ) సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది. ఈ ఎన్నికలో ఎంపీలందరూ (ఎన్నికైనవారు, నామినేటైనవారు) పాల్గొంటారు. సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు పద్ధతి ద్వారా ఈ ఎన్నికలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయి.

### అమెరికా వ్యాప్తంగా నిలిచిపోయిన వందలాది

# విమానాలు

- ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం, గంటలపాటు పడిగాపులు
- అమెరికా వ్యాప్తంగా నిలిచిపోయిన యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానాలు
- కంప్యూటర్ వ్యవస్థలో సాంకేతిక లోపంతో ప్రధాన సర్వీసులకు బ్రేక్
- వందలాది విమానాలు గంటల తరబడి నిలిచిపోయిన వైనం



02

### కాంగ్రెస్ సర్కార్ 2 లక్షల పింఛన్లు

# రద్దు చేసింది

## మూటలు మోసేందుకే సీఎం ఢిల్లీ వెళ్తున్నారు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మరోసారి ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం() రెండు లక్షల పింఛన్లను రద్దు చేసిందని హరీశ్ రావు ఆరోపించారు. పింఛను రూ.4 వేలు ఇస్తామని చెప్పి.. ఇంకా పెంచలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు గురుదక్షిణగా గోదావరి జలాలను తరలిస్తున్నారని ఆరోపించారు. కన్నెపల్లి పంపులను ఆన్ చేస్తే.. అన్ని ప్రాజెక్టులు నిండుతాయని సూచించారు. మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు ధర్నా చేస్తే కేసులు పెట్టారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మూటలు మోసేందుకే ఢిల్లీ వెళు న్నారని హరీశ్ రావు పునర్ఘటించారు.



బీసీలకు 42శాతం కోటా పేరిట రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని ఎద్దేవా చేశారు.

### ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ల

# అంశం తీసివేయాలి

- ఒవైసీ, అజారుద్దీన్, షబ్బీర్ అలీ వంటి వారు బీసీలు ఎలా అవుతారు?
- మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమన్న కిషన్ రెడ్డి
- రాష్ట్రపతి, ప్రధానిలతో తాను స్వయంగా మాట్లాడతానని వ్యాఖ్య



హైదరాబాద్,ఆగస్టు07,(నిజం చెపుతాం) మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను తీసివేస్తే... తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో తాను వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ల అంశాన్ని తొలగిస్తే, తాను స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలతో మాట్లాడతానని కిషన్ రెడ్డి చెప్పారు. బీసీ రిజర్వేషన్లతో ముస్లింలను ఎలా ముడిపెడతారని ప్రశ్నించారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించుకోవాలని సూచించారు. అసదుద్దీన్ ఒవైసీ, అజారుద్దీన్, షబ్బీర్ అలీ వంటి వారు బీసీలు ఎలా అవుతారని ప్రశ్నించారు.

### భారత్‌పై ట్రంప్

# టారిఫ్ వార్

- భారత ఎగుమతులపై 50 శాతానికి సుంకాలు పెంచిన అమెరికా
- భారీ సుంకాల తర్వాత కూడా బలపడిన రూపాయి
- డాలర్‌తో పోలిస్తే 3 పైసలు పుంజుకున్న భారత కరెన్సీ
- అయినా బెదరని రూపాయి!



02

### కిషన్ రెడ్డి

# కుట్రలను సాగనివ్వం

- బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామన్న పొన్నం ప్రభాకర్
- ముస్లింల పేరుతో అడ్డుకోవడం సరికాదని వ్యాఖ్య
- ఉత్తరాదిన అనేక రాష్ట్రాల్లో బీజేపీని బీసీలు తిరస్కరించారన్న పొన్నం




హైదరాబాద్,ఆగస్టు07,(నిజం చెపుతాం) బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ధర్నా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ధర్నా శిబిరానికి ఢిల్లీలోని పలువురు పార్టీ పెద్దలు తరలి వచ్చారు. కాసేపటి క్రితం ఢిల్లీలో మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని చెప్పారు

### ధర్మస్థల కేసులో కీలక

# పరిణామం

## తవ్వకాల్లో పురుషుడి అస్థిపంజరం లభ్యం

- అధికారికంగా ధృవీకరించిన కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర
- ఫిర్యాదుదారుడు చెప్పిన 13 ప్రాంతాల్లో సిట్ తవ్వకాలు
- ఆరో స్థానంలో అస్థిపంజరం గుర్తింపు
- లభ్యమైన అవశేషాలు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలింపు



02

### హైదరాబాద్‌లో

# భారీ వర్షం

- కూకట్‌పల్లి, ఎల్బీనగర్ సహా నగరంలోని పలు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు పోలీసుల తీవ్ర ప్రయత్నాలు
- అస్తవ్యస్తంగా మారిన నగర జనజీవనం

హైదరాబాద్,ఆగస్టు07,(నిజం చెపుతాం) భాగ్యనగరాన్ని గురువారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వానతో హైదరాబాద్ నగర జీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. ముఖ్యంగా, ఐటీ ఉద్యోగులు ఇళ్లకు బయలుదేరే కీలక సమయంలో వర్షం దంచికొట్టడంతో సైబర్ సిటీ ప్రాంతంలో ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుపోయింది. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు.



# ధర్మస్థల కేసులో కీలక పరిణామం...

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ధర్మస్థల సామూహిక ఖననాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) జరుపుతున్న తవ్వకాల్లో పురుషుడి అస్థిపంజరంతో పాటు పలు మానవ ఎముకలు లభ్యమైనట్లు కర్ణాటక హోంశాఖ మంత్రి జి. పరమేశ్వర తొలిసారి అధికారికంగా ధృవీకరించారు. గురువారం నాడు బెంగళూరులో విలేకరులతో మాట్లాడిన హోంమంత్రి పరమేశ్వర, ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. "ఒక గుర్తుతెలియని వ్యక్తి తాను 13 ప్రాంతాల్లో మృతదేహాలను పాతిపెట్టినట్లు ఫిర్యాదు చేశాడు. అతని వాంగ్మూలం ఆధారంగా సిట్ బృందాలు ఆ ప్రాంతాల్లో తవ్వకాలు చేపట్టాయి. ఆరో ప్రదేశంలో ఒక పురుషుడి అస్థిపంజరం దొరికింది. దీంతో పాటు మరో కొత్త ప్రదేశంలోనూ కొన్ని ఎముకలు లభ్యమయ్యాయి. లభ్యమైన అన్ని అవశేషాలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి (ఎఫ్ఎస్ఎల్) పంపాం" అని ఆయన స్పష్టం చేశారు. 13వ స్థానంలో మాత్రం ఇంకా ఏమీ దొరకలేదని ఆయన తెలిపారు. ఫిర్యాదుదారుడు మెజిస్ట్రేట్ ముందు సెక్షన్ 164 కింద వాంగ్మూలం ఇస్తూ, తాను వందల సంఖ్యలో మృతదేహాలను పూడ్చిపెట్టినట్లు చెప్పడంతో ప్రభుత్వం ఈ కేసును తీవ్రంగా పరిగణించి సిట్ ఏర్పాటు చేసిందని పరమేశ్వర గుర్తుచేశారు. దర్యాప్తులో ప్రభుత్వం ఎలాంటి జోక్యం చేసుకోదని, శాస్త్రీయంగా, సాంకేతిక పరిజ్ఞానంతో నిజానిజాలు నిగ్గు తేల్చాలని సిట్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చామని ఆయన వివరించారు.

# అమెరికా వ్యాప్తంగా నిలిచిపోయిన వందలాది విమానాలు

అమెరికాకు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సేవలకు బుధవారం తీవ్ర అంతరాయం కలిగింది. సంస్థ కంప్యూటర్ వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక లోపంతో అమెరికా వ్యాప్తంగా అన్ని ప్రధాన (మెయిన్‌లైన్) విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది. ఈ ఘటనతో వందలాది విమానాలు ఆయా ఎయిర్ పోర్టులలోనే గంటల తరబడి నిలిచిపోయాయి. దీంతో సర్వీసులు ఆలస్యం కావడంతో వేలాది మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో నిరీక్షిస్తున్నారు. సమస్యను పరిష్కరించేలోగా మరిన్ని సర్వీసులు ఆలస్యమయ్యే అవకాశం ఉందని సంస్థ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) కూడా రంగంలోకి దిగింది. షికాగో, డెన్వర్, హ్యూస్టన్, నెవార్క్, శాన్ ఫ్రాన్సిస్కో వంటి ప్రధాన విమానాశ్రయాల నుంచి యునైటెడ్ ఎయిర్ లైన్స్ విమానాలు బయలుదేరకుండా 'గ్రౌండ్ స్టాప్' ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఇటీవలి కాలంలో సాంకేతిక లోపాలు అమెరికా విమానయాన రంగానికి తీవ్ర సమస్యగా మారాయి. గత నెలలో అలస్కా ఎయిర్‌లైన్స్‌లో ఐటీ సమస్య తలెత్తింది. దీంతో కొన్ని గంటల పాటు ఎయిర్‌పోర్టుల్లోనే తన విమానాలను నిలిపివేసింది. ఈ ఏడాది న్యూయార్క్ ప్రాంతంలోని విమానాశ్రయాల్లో ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌లు పలు సార్లు నిలిచిపోయాయి. ఇక, గత జనవరిలో వాషింగ్టన్‌లోని రీగన్ నేషనల్ విమానాశ్రయం సమీపంలో ప్రయాణికులతో వెళుతున్న విమానం.. సైనిక హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. దీంతో పదుల సంఖ్యలో ప్రయాణికులు మరణించిన విషయం తెలిసిందే.

# భారత్‌పై ట్రంప్ టారిఫ్ వార్..

భారత్‌తో వాణిజ్యం విషయంలో అమెరికా కఠినంగా వ్యవహరించింది. భారత ఎగుమతులపై సుంకాలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయినప్పటికీ, ఈ పరిణామం రూపాయి మారకం విలువపై తక్షణ ప్రతికూల ప్రభావం చూపకపోవడం గమనార్హం. ఈ రోజు ఉదయం ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 3 పైసలు బలపడి 87.69కి చేరుకుంది. రష్యా నుంచి భారత్ ముడి చమురును దిగుమతి చేసుకోవడాన్ని నిరసిస్తూ డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. భారత ఉత్పత్తులపై అదనంగా మరో 25 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించారు. దీంతో భారత ఎగుమతులపై అమెరికా విధించే మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌కు ఇది ఒక 'జరిమానా' అని ఆయన వ్యాఖ్యానించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగించే ఇతర దేశాలపైనా ఇలాంటి చర్యలే ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా నిర్ణయంపై భారత్ తీవ్ర స్పందనఅమెరికా తీసుకున్న ఈ నిర్ణయం "అన్యాయం, అసంబద్ధం, అహేతుకం" అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. తమ దేశ ఇంధన అవసరాల గురించే తాము ఆలోచిస్తున్నామని స్పష్టం చేసింది. "140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగానే మేము చమురు దిగుమతులు చేసుకుంటున్నాము. ఈ విషయంలో మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం.

# గ్రామానికి 500 ఈత మొక్కలు నాటించము.

తుర్కపల్లి, ఆగస్టు07(నిజం చెపుతాం) : మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో గురువారం ఈత చెట్ల ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎక్సైజ్ అధికారి విష్ణుమూర్తి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గ్రామానికి 500 మొక్కల చొప్పున 15 వేల మొక్కలను నాటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ దీపిక, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ విజయసారథి ,ఏపీఓ ఎర్ర నారాయణ ,ఈసీ సింగమలై యశోద, పంచాయతీ కార్యదర్శి మనీ ప్రసాద్, పిఏ జ్యోతి, వెంకటేష్, హిమాం, మహేష్, కానిస్టేబుల్స్ అల్వాల సత్యనారాయణ, బాలరాజు, నరసింహులు, వెంకటేష్, బాలకృష్ణ, లక్ష్మయ్య, కృష్ణ, రాజయ్య, సద్గురు, బాలయ్య పోచమ్మ ,మల్లేష్,



నారాయణ,రాములు, మంజుల, కమలమ్మ, పాల్గొన్నారు.

# మంచి మనస్తత్వంతో ఆర్థిక సహాయం అందజేత

మునుగోడు ఆగష్టు 07 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జంపాల చంద్రయ్య బుధవారం రాత్రి గుండెపోటుతో అకాల మరణం చెందారు ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్, చంద్రయ్య మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు గ్రామ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం మునుగోటి నరేష్, ప్రధాన కార్యదర్శి జంపాల మారయ్య, లింగస్వామి,



మునుగోటి వెంకన్న, యాదయ్య, జంపాల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# మొదట వచ్చే తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి

మునుగోడు మండలం జమాస్థాన్ పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ మిర్యాల నాగలక్ష్మి ఆమె మాట్లాడుతూ తల్లిపాలు శ్రేష్టమైనవి మొదట వచ్చే పాలు బిడ్డకు అమృతం లాంటిదని తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు బాలింతలకు గర్భిణీలకు తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఏ. మల్లమ్మ, ఆశా కార్యకర్త ఎల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు...



# భూమన అనుచరుల దాడి ఘటన.

తిరుపతిలో గిరిజన యువకుడిపై భూమన అనుచరుల దాడికి సంబంధించిన వీడియో వైరల్ గా మారిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు.. నిందితులను అరెస్టు చేశారు. దాడి ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను తిరుపతి ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే భూమన కారు డ్రైవర్ గా పనిచేస్తున్న అనిల్ రెడ్డి తిరుపతిలో 'ఎస్‌వీపీ బైక్ రైడర్స్ అండ్ రెంటల్స్' కూడా నిర్వహిస్తున్నాడు. ఇటీవల పవన్ అనే గిరిజన యువకుడు బైక్ రెంట్‌కు తీసుకెళ్లాడు.

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

ఆత్మకూర్(ఎం) ఆగస్టు 7(నిజం చెపుతాం) కోరటికల్ గ్రామంలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వారు కొరటికల్ గ్రామంలో కే హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామంలో ఏర్పాటు చేశారు అనేక రకాల జబ్బుల కు సంబంధించిన మందులను ప్రజల కు ఉచితం గా అందించారు అదే విధంగా దీర్ఘకాలిక సమస్య ఉన్నవారు తమ హాస్పిటల్ కు వచ్చి క్యాంపు సమయంలో ఉచితంగా చికిత్స తీసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ మా గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయుటకు సహకరించిన కేహెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా హాస్పటల్ సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బి ఆర్



ఎస్ వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, సీనియర్ నాయకులు,బీఆరెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి,బెజ్జరబోయిన లక్ష్మణ్ ముదిరాజ్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, చామకూర వెంకటస్వామి, చుంచు వీరస్వామి, చుంచు సమయ్య, చుంచు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఐ జె. జగన్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జె. జగన్ జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సింగం కృష్ణ,రేవనపల్లి బుగ్గ రాములు,ఉపాధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్,కలిసి ఎస్సై కి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకై ఎస్ఐ జగన్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరులు,తదితరులు,పాల్గొన్నారు



# ఘనంగా చేనేత జాతీయ దినోత్సవం వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు07,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లోని పద్మశాలి చేనేత సహకార సంఘం వారి ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు చేనేత వస్త్రాలకు ఆదరణ కరువైతుందని,చేనేత మగ్గాలపై నేసిన వస్త్రాలకు బదులుగా డూప్లికేట్ ప్రింటింగ్ చీరలు మార్కెట్లోకి వచ్చి చేనేత కార్మికుల పొట్ట కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులను ఆదుకొని వారి అభివృద్ధి కొరకై పాటుపడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంగిశెట్టి లక్ష్మీనారాయణ,వంగరి రఘు,సురేపల్లి గాలయ్య,విడం వెంకటేశం,గుర్రం సత్యనారాయణ,గంజి వేణు,మేకల బిక్షపతి,చేనేత కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 07 ( నిజం చెపుతాం) తల్లి పాలె బిడ్డకు అమృతంతో సమానమని తల్లిపాలు పిల్లల మేధస్సు మెరుగు పరుస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ అన్నారు. బుధవారం ప్రపంచ తల్లి పాలవారోత్సవాలసందర్భంగా మండలంలోని గడ్డమిది అప్పంపల్లి గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాలపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన గర్భ సంచి క్యాన్సర్ తోపాటు అండశాయ క్యాన్సర్ రాకుండా దోహదపడుతుందని పేర్కొన్నారు. తదనంతరం గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణి చేశారు.




ఈకార్యక్రమంలో వైద్యులు ఆదిత్య గౌడ్, అక్షత, రాకేష్, మహేంద్రవర్మ, ఘగన్, చందన తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 07 ( నిజం చెపుతాం) స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పరడే గ్రౌండ్లో జరిగే ఉత్సవాలకు వచ్చే ముఖ్య అతిథి స్పీచ్ ను సీపీఓ ఆధ్వర్యంలో చూడాలన్నారు. ఆగస్టు 8 వరకు అందరు అధికారులు సిపిఓ ను స్పీచ్ నోట్స్ ఇవ్వాలన్నారు. తాసిల్దార్ స్టేజి చూసుకోవాలని, హార్టికల్చర్ వారు డెకరేషన్ ఏర్పాట్లు, పోలీస్ శాఖ గార్డ్ అఫ్ హానర్ కల్పించాలన్నారు. డీఈవో సాంస్కృతిక కార్యక్రమాలు చూడాలని స్కూలు పిల్లలు ఎక్కువగా వచ్చేలా చేయాలన్నారు. ప్రతి శాఖ అవార్డ్స్ కొరకు రెండు లేదా మూడు పేర్లు పంపాలన్నారు. డీఎస్ఓ డిఎం సివిల్ సప్లై వారు స్నాక్స్ టి ఇతర వసతులు



కల్పించాలని, ట్రాన్స్ కో వారు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. జనరేటర్ నుస్టాండ్ బై ఏర్పాటు చేయాలని సూచించారు. ఫిషరీస్ అనిమల్ హస్బెండరీ కొన్ని శాఖల వారికి స్టాల్స్ ఏర్పాటు చేయాలనీ తెలిపారు. కొన్ని శాఖల స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మెడికల్ డిపార్ట్మెంట్ వారు క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీ వారు వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి శాఖ స్టాఫ్ అందరూ హాజరుకావాలని కలెక్టర్ కార్యాలయం పరేడ్గ్రౌండ్లో జరిగే కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్.శ్రీను ఆర్ డి ఓ రామచంద్ర సిపిఓ శైలేష్ సంబంధిత అధికారులు మున్సిపల్ కమీషనర్ భోగేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా ఇచ్చిన మాజీ శాసనసభ్యులు శ్రీ.యస్.రాజేందర్ రెడ్డి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 07( నిజం చెపుతాం) ఈ రోజు దామరగిద్ద మండలం కాన్కుర్తి గ్రామములోని నారాయణపేట %–% కోడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్షలో నారాయణపేట గౌరవ మాజీ శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ యస్. రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ %మీరా% మాట్లాడుతూ......కాన్కుర్తి గ్రామములో సుమారు 720 ఎకరాలు భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ%శీ% 14 లక్షలకు గాను 30 లక్షలు, పునరావాసంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు, దామరగిద్ద మండలం ను శశ్యశామలం చేసేది మన బి ఆర్ యస్ ప్రభుత్వం తప్ప మరి ఏ ప్రభ్యుత్వం చేయదు. జిల్లా మొత్తము ఎక్కడ రైతు నష్టపోతున్నారో అందరికీ 25 నుండి 30లక్షలు ఇస్తా అని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినారు. దయచేసి రైతులు మీరు అధైర్యపదవద్దు మీ వెనకాల మేము మద్దతు తెలుపుతాము ఉద్యమాన్ని రైతులకు న్యాయం జరిగేవరకు రెవెన్యు అధికారులకు నేను ఒక్కటే చెపుతున్నా ముందు మీరు గ్రామ సభలు పెట్టండి రైతులకు డి పీ ఆర్ ముందు చూపియండి ఏఏ సర్వేనంబర్లకు నీళ్ళు ఇస్తున్నారు ఏఏ సర్వే నంబర్లు



నారాయణపేట %–% కోడంగల్ ప్రాజెక్టు కింద పోతున్నాయి పరిహారం యెంత ఇస్తున్నారు గ్రామ సభల ద్వారా వివరించండి. లేకపోతె ఈ ఉద్యమం ఇంకా ఉధృతం చేస్తాము అని అన్నారు తదనంతరం కాన్ కుర్తి నుండి దామరగిద్ద వరకు రైతులు చేపట్టిన పాదయాత్రకు జెండా ఊపి ప్రారంభించారుఈ కార్యక్రమములో మండల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో హక్కులను సాధించుకుందాం

జనగాం జిల్లా ఆగస్టు 7 (నిజ%శీ% చెపుతా%శీ%): కె జి కె ఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, జిల్లాలో ఆగస్టు 2 నుండి అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర. జనగామ జిల్లా,లింగాల గణపురం మండలం, సిరిపురం గ్రామంలో అమరులు బస్వగాని కుమార చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పిస్తూ మండల అధ్యక్షులు బస్వగాని మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆగస్టు 2 న బొలగాని పుల్లయ్య 37వ వర్ధంతి నుండి 18న సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర ప్రతి సంవత్సరం లాగానే జనగామ జిల్లాల్లో నిర్వహిస్తున్నాము అన్నారు.ఎక్స్ గ్రేషియా,చెట్ల పెంపకానికి భూమి,పెన్షన్ తదితర హక్కులు సాధించిన చరిత్ర కల్లు గీత కార్మిక సంఘానిది.దానికి నాయకత్వం వహించిన బొమ్మగాని ధర్మబిక్షం,యస్ ఆర్ దాట్,తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య,దేశిని చిన్న మల్లయ్య,వర్దెళ్ళి బుచ్చి రాములు,పెరుమాళ్ళ జగన్నాథం,బొలగాని పుల్లయ్య,ఘనగాని గౌరయ్య దూడల నర్సయ్య,అంబటి సత్యనారాయణ లాంటి ఎందరో అమరవీరులు ఉన్నారు,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సభలు, సమావేశాలు,ర్యాలీలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి,ప్రజా ప్రతినిధులకు,సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా విన్నవిస్తాం.వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు,శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి.బెల్టు షాపులను పూర్తిగా నిషేదించాలి. కల్లులోని పోషకాలను,ఔషద గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలి.గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత



కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలి,కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగపడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి. నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు,జిల్లా కేంద్రంలో నెలకొల్పాలి,గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలి,తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలి రాష్ట్ర గౌరవ సలహాదారులు చంద్రయ్య ఈరోజు సిరిపురం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం జండా ఆవిష్కరణ చేశారు అనంతరం మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలి.కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి. గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ సభ్యులు కనకటి రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్,బండపల్లి శంకరయ్య,జిల్లా కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్, బాల్నే రాజయ్య, గొల్లపల్లి మురళీ,బుర్ర లక్ష్మీనారాయణ,కుర్ర రాజు,బైరగోని వెంకటయ్య యాదండ్ల పరంధామ,మార్క ఉపేందర్,బుషిగంపల సమ్మయ్య,పోతుగంటి కృష్ణమూర్తి,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్,తాళ్ల పెల్లి అంజయ్య, పెద్ద గౌడ్ బస్వగని బాల మల్లేష్,బస్వగని ఉపేందర్,బస్వగని పెద్ద రాములు,రమేష్,మల్లేష్,పెద్ద ఆంజనేయులు,చిన్న అంజయ్య, విఠల్,అంజయ్య , బూడిద శ్రీను,సంపత్,కళ్లెం నాగర్జున,బస్వాగానీ అనిల్, శోభన్,రమేష్,హరి,నరేష్, కళ్లెం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలిసిన భైంసా సబ్ కలెక్టర్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 07 (నిజం చెపుతాం)గురువారం భైంసా సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పుష్పగుచ్ఛన్ని అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు.



# సిసి రోడ్డు వేయకున్న బిల్లు మంజూరు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 07 (నిజం చెపుతాం)ఎక్కడైనా ప్రభుత్వ నిధులతో చేసే అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత బిల్లులు మంజూరు చేయడం జరుగుతుంది. అయితే సిసి రోడ్లు వేయకుండా బిల్లు మంజూరు చేసిన వైనం ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకెళ్తే%ా% ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 7 లక్షల రుపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఈ సిసి రోడ్డు గ్రామంలో రావుల సాయిరెడ్డి ఇంటి నుండి భూషణ్ రెడ్డి ఇంటి వరకు మార్చి నెలలో నిర్మించాలి. అయితే సిసి రోడ్డు నిర్మించుకుండనే ఏకంగా పంచాయతీ రాజ్ అధికారులు సిసి రోడ్డు పూర్తి అయిన్నట్లు మార్చి 30వ తేదీ న ఆన్లైన్ లో పొందుపర్చారు. దీంతో బిల్లు 697287 రుపాయలు మంజూరు చేశారు. సిసి రోడ్డు నిర్మించకుండా అధికారులు బిల్లులు మంజూరు చేయటం పై పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ వ్యవహారం బయటకు పొక్కటంతో అధికార పార్టీ నాయకులు సరిదిద్దుకుంటున్న పనిలో నిమగ్నమయ్యారు. దీంతో సిసి రోడ్ కు సంబంధించిన మెటీరియల్ బుధవారం రాత్రి డంపు చేశారు. తాజాగా గురువారం రోజు సిసి రోడ్డు వేయడానికి రోడ్డు ను చదును చేస్తుండగా బయటపడటంతో పంచాయతీరాజ్ అధికారులు ఆపివేశారు. ప్రభుత్వ నిబంధనలను పాటించాల్సిన



అధికారులే తుంగలో తొక్కడం కాకుండా మళ్లీ కప్పిపుచ్చుకోవటం ప్రయత్నం చేయటం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ వ్యవహారం బయటపడకుంటే ప్రభుత్వ బిల్లు స్వాహా చేసేవరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 7 (నిజం చెపుతాం)పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామంలో నిర్వహించిన పశువుల టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పశువైద్యులతో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, పశు రైతులు తమ పశువులకు విధిగా టీకాలు



వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అంబాజీ, ఎంపిడిఓ రాధా రాథోడ్, పశువైద్య అధికారి శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందాం





**- రేషన్ కార్డులు రాని వారు ఆందోళన చెందొద్దు**
**- వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్**
**- రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

తలమడుగు ఆగస్టు 07 ( నిజం చెపుతాం ప్రతినిధి): పార్టీలు పంచాయితీ లు పక్కన పెట్టి అందరి సహకారం తో నియోజకవర్గన్ని అభివృద్ధి చెసుకుందాం అని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు గురువారం తలమడుగు మండలంలోని సుంకిడి రైతు వేదికలో ఏర్పాటు తలమడుగు మరియు తాంసి మండలాలకు చెందిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు ముందుగా ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్వహించిన వనమహోత్సవంలో ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు గౌడ సభ్యులతో కలసి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు వన మహోత్సవానికి హాజరయిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కు మరియు జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాగతం పలికారు అనంతరం సుంకిడి గ్రామం లోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డు ల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా తలమడుగు మరియు తాంసి మండలాలకు చెందిన లబ్ధిదారులకు డెమో రేషన్ కార్డుల ను నాయకులు అధికారులు తో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు బోథ్ నియోజకవర్గమ్ లో చాలా సమస్యలు ఉన్నాయని వాటిని ఒక్కొక్కటిగా అందరి సహకారం తో పరిష్కరిస్తూ అభివృద్ధి చెయ్యడమే నా లక్ష్యం అని తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం ఎన్నో పోషక విలువలు కలిగి ఉన్నాయని వాటిని ఇతరులకు అమ్మకుండా లబ్ధిదారులు జాగ్రత్తగా ఉండాలని అలాగే ప్రభుత్వం ద్వారా అందించే పథకాల ను నేరుగా లబ్ధిదారులు అందేలా అధికారులు చర్యలు తీసుకువాలని మధ్యవర్తులను ఎవ్వరు నమ్మవద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి జిల్లా ఆర్డీవో స్రవంతి ఎమర్వో రాజ్ మోహన్ ఎంపీడీఓ శంకర్ డిటి ప్రభాకర్ బారస నాయకులు మెట్టె కిరణ్ కుమార్ కేదారిశ్వర్ రెడ్డి పిడుగు అభిరామ్ రెడ్డి అబ్దుల్లా గంగాధర్ తాంసీ తలమడుగు మండల నాయకులు అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఇంటి నుంచి వెళ్లి శవమై తేలాడు

తలమడుగు ఆగస్టు 07 ( నిజం చెపుతాం ప్రతినిధి ): మండలంలో ఓ వ్యక్తి ఇంటి నుంచి వెళ్లి శవమై కనిపించాడు ఎస్సై రాధిక తెలిపిన వివరాల ప్రకారం సుంకిడి గ్రామానికీ చెందిన దాసరి ప్రశాంత్ తండ్రి ఎర్రన్నతో వారసత్వ భూమి విషయంలో ప్రతిరోజు మద్యం మత్తులో గోడవపడేవాడు ఈ క్రమం లోనే ఈ నెల 6న అతిగా మద్యం తాగి తండ్రి తో గొడవ పెట్టుకొని ఇంటి నుంచి వెళ్ళాడు రాత్రి సమయం అయినా ఇంటికి తిరిగి రాకపోవడం తో బంధువులు చుట్టూ పక్కల వెతికాగా ఆచూకీ దొరక లేదు గురువారం సుంకిడి వాగులో శవమై కనిపించాడు మృతుని తండ్రి ఎర్రన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ....తగ్గేదే లేదు....

**- కాంగ్రెస్ వర్సెస్ బారస**
**- రేషన్ కార్డు పంపిణి సమావేశం లో**
**- బహాబాహీకి దిగిన ఇరు పార్టీల నాయకులు**

తలమడుగు ఆగస్టు 07 ( నిజం చెపుతా ప్రతినిధి ): సుంకిడి గ్రామం లో నిర్వహించిన నూతన రేషన్ కార్డు ల పంపిణి కార్యక్రమం లో కాంగ్రెస్ బారస పార్టీ నాయకులు బాహ బాహీకి దిగారు ఒకానొక సమయం లో ఒకరి మీదకు ఒకరు వెళ్లారు అయితే స్టేజ్ పై ఉన్న కాంగ్రెస్ నాయకుడు ఆత్మ చైర్మన్ అశోక్ మాట్లాడుతూ గత పదేళ్లలో బారస ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ను కూడా అందించలేదని ఎటువంటి పథకాలు ప్రజలకు అందలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తోడుగా ఉంటు అన్ని చేస్తుందని మాట్లాడగా జోక్యం చేసుకున్న బారస నాయకులు అయన మాటలను ఖండించారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు కష్టాలు పడుతున్నారని గ్యారంటీ ల పేరు తో ప్రజలను మోసం చేస్తున్నారని వట్టి హామీలు ఇచ్చి నట్టేట ముంచుతుందని



పేద ప్రజలకి బారస హయం లోనే అభివృద్ధి జరిగింది అని దమ్ముంటే చర్చకు రావాలని ఒకరి మీదకు మరొకరు వెళ్లారు పరిస్థితి ని గమనించిఅంతలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ డీసీసీబీ చైర్మన్ భోజ రెడ్డి చొరవ తీసుకోని ఇరు వర్గాల నాయకులను సద్దు మణిగించారు

# గ్రీన్ కార్డు నిరీక్షణకు తెరదించనున్న అమెరికా..

అమెరికాలో గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుని సంవత్సరాలుగా వేచి చూస్తున్న వారికి ఊరట కల్పించేందుకు అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత మొత్తం చెల్లిస్తే దరఖాస్తును త్వరగా పరిశీలించే అవకాశం తీసుకురానుంది. ఇందుకు అనుగుణంగా పలు ప్రతిపాదనలతో బిల్లును సిద్ధం చేసిన ప్రభుత్వం.. త్వరలో చట్టసభల్లో ప్రవేశపెట్టనుంది.

# జీవ నియంత్రణ సాధనలను ఉపయోగిద్దాం

తలమడుగు ఆగస్టు 07( నిజం చెపుతాం ప్రతినిధి ):విషపురిత రసాయన మందులకు బదులుగా సేంద్రియ కాషాయాలను వాడాలని డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు స్వామి తెలిపారు గురువారం మండల కేంద్రం లో గల రైతులకు సేంద్రియ మందుల కాషాయల పట్ల అవగహన కల్పించారు వావిళ్లకు కాషాయం తయారు చేసి రైతులకు పంపిని చేయడం జరిగింది రైతులు విషపూరిత పురుగు మందులు వాడకం తగ్గించి కాషాయలు తయారు చేసుకొని వాడడం వాళ్ళ రైతుకు ఖర్చు తగ్గడమే కాకుండా నేల ఆరోగ్యం పెంపొందించవచ్చు నీమ్ ఆయిల్ వావిళ్లకు కాషాయం అగ్నిహస్త్రం వాడడంవల్ల రసం పీల్చు పురుగులు లద్దె పురుగు పెను బంక వంటి వాటిని నివారించవచ్చు అని అలాగే ఒకవేళ పురుగు మందులు స్ప్రే చేసే సమయం లో సరైనా పి పి



ఈ కిట్లు ధరించాలని అని సంస్థ సభ్యులు గ్రామస్తుల కు అవగహన కల్పించారు ఈ కార్యక్రమం లో అంకిత పావని పాల్గొన్నారు

# బీఈడీ కాలేజీ పక్కన ఉన్న బడ్డీ షాపును తక్షణమే తొలగించాలని

**- మాల మహానాడుఅధ్యక్షులు దాసరి శేఖర్**

భద్రాచలం ఆగస్టు 7 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భూపతి రావు కాలనీ నందు జరిగిన మాల మహానాడు పట్టణ కమిటీ సమావేశంలో మాల మహానాడు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ భద్రాచలం బీఈడీ కాలేజీ పక్కన ఉన్న బడ్డీ షాపును తక్షణమే తొలగించాలని దాసరి శేఖర్ అన్నారు బిఈడి కాలేజ్ మహిళా విద్యార్థులు కామెంట్ చేస్తూ కొంతమంది ఇబ్బందులు గురి చేస్తున్నారు ప్రజలు తిరగటానికి కూడా షాపుని ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు ఎన్నిసార్లు ప్రజలు అధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదు కొంతమంది ఉద్యోగస్తులు స్థలాలను ఆక్రమించుకొనిఅద్దెలకిచ్చుకుంటున్నారు తక్షణమే షాపుల్ని తొలగించకపోతే ప్రజల ఆగ్రహానికి గురవకు తప్పదు త్వరలో షాపుల్ని తొలగించకపోతే ధర్నాకి దిగుతామని దాసరి శేఖర్ ఈ



సందర్భంగా అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవరాజు శ్రీను రమేష్ సురేష్ కుమార్ రమణయ్య రాంబాబు అర్జున్ దాసు తదితరులు పాల్గొన్నారు.

# వనవాసికి. జ్వరమొచ్చింది..

**-పదిమందికి డెంగ్యూ.. ఇద్దరికీ టైఫాడ్..**

చర్ల ఆగస్టు 7 (నిజం చెప్పు చెపుతాం) మండల కేంద్రంలోని కొమరం భీమ్ వనవాసి కళ్యాణ పరిషత్ ఆశ్రమం లో 29 మంది విద్యార్థులు విద్య అభ్యర్థిస్తున్నారు . వీరికి కొద్దిరోజులుగా శరీరం పై దురదలతో బాధపడుతుండగా ఆశ్రమం సిబ్బంది గురువారం చర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్ రక్త పరీక్షలు నిర్వహించి పదిమందికి డెంగ్యూ ఇద్దరికీ టైఫాడ్ వచ్చినట్లు గుర్తించి జ్వర పీడితలకు మందులు పంపిణీ చేశారు.



# తల్లిపాల బిడ్డకు శ్రేష్టం





కేశంపేట ఆగస్టు 6 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్కంపేట వేముల నర్వ అంగన్వాడీ సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు సూపర్వైజర్ శమంతకమణి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, అంగన్వాడి కేంద్రంలో అందించే పోషకాహారం తీసుకోవాలని సూచించారు, ఆకుకూరలు పండ్లు కూరగాయలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎం సిస్టర్స్ గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

# షైన్ హై స్కూల్‌లో ఘనంగా రాఖీపూర్ణిమ వేడుకలు

బోనకల్ ఆగస్టు 7 నిజం చెపుతాం స్థానిక షైన్ హై స్కూల్ లో రాఖీపూర్ణిమ వేడుకలు చాలా ఘనంగా జరుపుకున్నారు...విద్యార్థులుఅందరు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.బాలికలు అందరు బాలురకు రాఖీలను కట్టారు.. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, ధర్మ పరిరక్షణ ప్రభోదమే రాఖీ అని, శ్రావణ పౌర్ణమి నాడు జరుపుకోవడం సంప్రదాయం అన్నారు. అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా సోదరుల చేతికి రాఖీ కట్టి, వారు చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని సోదరి ఆశిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మియా, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉ



పాధ్యాయ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# డిస్టిక్ ఆటోలను హైదరాబాద్లో నడిపించుకునేటట్టు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించాలి

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పెట్ ఆగస్టు 07( నిజం చెపుతాం న్యూస్ ) కుడివిజన్ న్యూ హాఫీజ్ పెట్ లో ఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆటో డ్రైవర్లు నిరసన చేశారు తమను హైదరాబాద్ సిటీలో రానివ్వకుండా అక్కడి ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారని మీరు వేరే జిల్లాల వారు హైదరాబాద్ సిటీలో ఆటో నడపడానికి వీలు లేదు అని గొడవలు చేస్తున్నారు ఒక్కోసారి చెయ్యి కూడా చేసుకుంటున్నారు మేము అప్పులు చేసి ఏంటి పేపర్లు తాకట్టుపెట్టి భార్య బంగారపు గొలుసులు తాకట్టుపెట్టి ఆటోలు కొనుక్కున్నాము ఇప్పుడు నెలసరి కిస్తీలు కట్టడానికి కూడా వీలు లేకుండా పోయింది మేమందరం తెలంగాణ ప్రజలమే కావున తెలంగాణ ప్రభుత్వంతో మేము కోరుకునేది ఒకటే మమ్మల్ని హైదరాబాద్ సిటీలో ఆటో నడిపించుకునేటట్టు వీలు కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఏసినా అప్పులు తీర్చలేక నానా అవస్థలు పడుతున్నాము ఇతరరాష్ట్రాలైన రాజస్థాన్, యూపీ,బీహార్ నుండి ఇక్కడ వచ్చి ఆటోలు కొనుగోలు చేసి వాళ్లు జీవన ఉపాధి



పొందుతున్నారు , అలాంటప్పుడు మేము తెలంగాణ నివాసతులైన మాకు హైదరాబాదులో ఆటోలు తోలవద్దు అనడం ఎంతవరకు న్యాయం? కావున ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మాపై దయ తలచి మాకు న్యాయం చేయవలసిందిగా అబ్దుల్ అహద్, షేక్ జలీల్ అహ్మద్, షేక్ జమీల్, అబ్దుల్ జావేద్, మహమ్మద్ సైఫ్, మహమ్మద్ సమీర్ తదితరులు కోరుతున్నారు

# మాకు న్యాయం చేయండి..

**- భూమిపుత్ర సొసైటీ సభ్యులు**

భద్రాచలం ఆగస్టు 7 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల.గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని వెలుగులోకి తెచ్చిన వార్తా కథనాలను తప్పుడు కథనాలని అనడం దుర్మార్గమని చర్ల మండలం మొగళ్ళపల్లి గ్రామానికి చెందిన భూమిపుత్ర గిరిజన మహిళా సొసైటీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు.మీడియాలో కథనాలు వచ్చిన తర్వాతనే సొసైటీకి సంబంధించిన పుస్తకాలను రేజింగ్ కాంట్రాక్టర్ కమిటీ సభ్యులకు ఇచ్చారని వారన్నారు.ఇసుక రీచ్ మంజూరు అవడానికి రేజింగ్ కాంట్రాక్టర్ కోట్లు ఖర్చు పెట్టారని అందువల్లనే పుస్తకాలు ఆయన దగ్గర ఉంచాడని సొసైటీ అధ్యక్షురాలు తమతో గొడవ పడడం నిజం కాదా,ఆ. గొడవ పోలీస్ స్టేషన్ వరకూ చేరడం నిజం కాదా అని వారు ప్రశ్నించారు.గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరగవలసిన విచారణ రేజింగ్ కాంట్రాక్టర్ ఇంటి వద్ద జరిగిన విషయం అబద్ధమా, అధికారులు కూడా రేజింగ్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై తమను అన్యాయం చేస్తూ తమకు అనుకూలంగా ఉన్న పత్రికలలో అన్యాయం చేస్తున్న వ్యక్తిని అందరి వాడు అని డబ్బులిచ్చి కథనాలు రాయించుకున్నారని మండిపడ్డారు.అక్రమాలు చేసే వ్యక్తులను ఆహా ఓహో అంటూ రాసే వారు గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని తమ పత్రికల్లో ఎందుకు రాయరని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు సైతం పారదర్శకంగా



వ్యవహరించడం లేదని ఈ సందర్భంగా ఆరోపించారు భూమిపుత్ర సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అక్రమాలకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని జిల్లా కలెక్టర్ భద్రాచలం ఐటిడిఏ పిఓ తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ మరియు పాత్రికేయులందరి సమక్షంలో బహిరంగ విచారణకు మేము సిద్ధం అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.చర్ల మండలంతో పాటు భద్రాచలం డివిజన్ లో ఉన్న పాత్రికేయులందరూ మొగళ్ళపల్లి వచ్చి వివరాలు తెలుసుకొని తమకు జరిగిన అన్యాయాన్ని బహిర్గత పరచాలని కోరారు.

# ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న సాయిబాబా

శేరిలింగంపల్లి, ఆగస్టు 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాద్, నంది నగర్ లోని కేటీఆర్ నివాసం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన నిర్వహించిన శేరిలింగంపల్లి ముఖ్య నాయకుల సమావేశంలో కూకట్ పల్లి శాసనసభ్యులుపి మాధవరం కృష్ణారావు తో కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు కృషి చేయాలని ఈ సమావేశం ద్వారా కేటీఆర్ పిలుపునిచ్చారు



# నులిపురుగుల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత

**- టాస్క్ ఫోర్స్ మీటింగులో వెల్లడి డాక్టర్ స్రవంతి**

బోనకల్ ఆగస్టు7 నిజం చెపుతాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోనకల్ నందు "జాతీయ నులిపురుగుల నివారణ దినం" సందర్భంగా మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఆగస్టు 11వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం జరుగును. అనారోగ్య కారణాల చేత మాత్ర వేయని పిల్లలకు ఆగస్టు 18న, మోప్ అప్ రౌండ్ లో వేయటం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో 1-19 సం వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్ర ను వేయటం జరుగుతుంది. బోనకల్ మండలం లో గల 1 జూనియర్ కాలేజీ, 46 గవర్నమెంట్ పాఠశాలలు, 7 ప్రైవేట్ స్కూల్లు, 57 అంగన్వాడి సెంటర్లు లో గల 6208 పిల్లలకు ఈ మాత్ర ను ఇవ్వటం జరుగుతుంది. లైన్



డిపార్ట్మెంట్ అధికారుల సహకారం కోరుతూ ఈ మీటింగ్ నిర్వహించాముఈ కార్యక్రమంలోతాహసిల్దార్ రమాదేవి , యం పి డి ఓ ,రమాదేవి,యం వి ఓ పుల్లాయ, సీ డి ఓ పి , హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్ చట్టం తీసుకురవాలి

సోమాజిగూడ, ఆగస్టు 7(నిజం చెప్తాం): ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్ చట్టం తీసుకురవాలని సోషలిస్ట్ కూటమి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిడాక్టర్. సింగం శ్రీనివాసరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం కోసం పార్లమెంట్లో బిల్లు పెట్టాలని దేశావ్యాప్త ఆందోళనలో బాగంగాతెలంగాణ లో అన్ని జిల్లాల్లో ఆందోళనకార్యక్రమాలు నిర్వహిస్తుమని ప్రధాని నరేంద్ర మోడీ స్పందించాలని లేని పక్షంలో ఉద్యమస్వరూపం మారుతుందని అన్నారు. జైహింద్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రైవేట్ రంగం90% పెరిగి 10%కూడా ప్రభుత్వ రంగంకూడా లేదని, ప్రభుత్వఉద్యోగాలు 1కోటి 76లక్షలు మించి 2014నుండి ఒక్క ఉద్యోగం కూడా పెరగలేదని సంవత్సరానికి 2కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన ప్రధాని ఎన్ని ఉద్యోగాలు కల్పించారో ప్రజలకు తెలపాలని అన్నారు వలసవాద దోపిడీ పెరిగి స్థానిక భూమి కి తీరని అన్యాయం జరుగుతుందని అందుకే ప్రై వేట్ లో స్థానికులకు రిజర్వేషన్ అడుగుతున్న పరిస్థితిని




ప్రధాని గ్రహించాలన్నారు.ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ సభ్యులు డా. సింగం శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, యల్. జైబాబు జాతీయ కార్యదర్శి, యన్. రాజు తెలంగాణ కార్యదర్శి, జిలకర. బాలస్వామి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అశ్విని పూలే సంస్కృతి కళా మండలి, ఆడవాళ్లి. సరిత విద్యార్థి విభాగం తదితరులు పాల్గొన్నారు.

# నొప్పితో ప్రాణం పోయినంత పనైంది..

భారత జట్టుతో జరిగిన ఉత్కంఠభరితమైన చివరి టెస్టులో భుజం నొప్పితోనే మైదానంలోకి బ్యాటింగ్ చేయడానికి రావడం వెనుక ఉన్న కారణాలను ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ క్రిస్ వోక్స్ తాజాగా వెల్లడించాడు. జట్టు కోసం తాను చేసిన సాహసాన్ని, ఆ సమయంలో అనుభవించిన తీవ్రమైన నొప్పిని గుర్తుచేసుకున్నాడు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వ్యవసాయ యాంత్రికరణ పై ఉప-మిషన్(ఎస్ ఎం ఏ ఎం) పథకం.

**- ధర ఖాస్తులకు మహిళా రైతుల నుండి ఆహ్వానం.**
**-మండల వ్యవసాయ అధికారి- రెహానా.**

డిండిఆగస్టు 07 నిజం చెపుతాం:వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పై ఉప -మిషన్. పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50%రాయితీపై ఇతరులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రెహానా ఒక ప్రకటనలో తెలియజేశారు, మండలంలోని మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మొత్తం 228 యూనిట్లు మండల పరిధిలో రాయితీపై అందించ నున్నమని తెలిపారు.

1).పవర్ న్యాప్ సాక్ స్ప్రేయర్: జనరల్ -17 ఎస్సీ-4 ఎస్టీ-1
2).బ్యాటరీ/ మ్యానువల్లి ఆపరేటడ్ స్ప్రేయర్:జనరల్ -131 ఎస్సీ-29 ఎస్టీ-12
3.) రోటవేటర్:జనరల్ -8 ఎస్సీ-2
4.) సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్:జనరల్ -2 ఎస్సీ-1
5). డిస్క్ హేరో/ కల్టివేటర్ ఎంబి ప్లవ్ /కేజ్:జనరల్ -8 ఎస్సీ-2
6). బండ్ ఫార్మర్ నాన్ పిటిఓ: %ర్ 2
%7). బండ్ ఫార్మర్ పిటిఓ: %ర్ 1
%8). పవర్ వీడర్:జనరల్ - 1
9). బ్రష్ కట్టర్:జనరల్ - 2 ఎస్సీ-1
10). పవర్ టిల్లర్:జనరల్ - 1



11). స్ట్రాబెలర్:జనరల్ - 2 ఎస్సీ-1

రాయితీ నీ పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదై వుండాలి. భూమి పాస్ బుక్,ఆధార్ కార్డు,ట్రాక్టర్ ఆర్ సి ,(ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే) దరఖాస్తులు ఈనెల 14 తేదీ లోపల అసిస్టెంట్ వ్యవసాయ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఆసక్తి గల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ సంవత్సరం కేవలం మహిళా రైతులకు మాత్రమే ఇవ్వబడును.ఈ రాయితీని పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదు ఉండాలి. ట్రాక్టర్ పరికరాల కోసం అప్లికేషన్ చేసేవారు ఆర్ సి ఆడవారి పేరు మీద లేకున్నా భర్త పేరు మీద ఉన్న దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు.దరఖాస్తులకు చివరి తేదీ 14-08-2025 వరకు అసిస్టెంట్ వ్యవసాయ అధికార్లకు సమర్పించాలని ఈ సందర్భంగా డిండి మండల వ్యవసాయ అధికారి రెహానా తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా

**- కాంగ్రెస్ ఎన్నికల హామీ 10.000 జీతం వెంటనే అమలు చేయాలి మండల వనరుల కేంద్ర కార్యాలయం ముందు ధర్నా**







డిండి ఆగస్టు 07, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలో ఏఐటీయూసీ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలపై నేడు డిండి మండల వనరుల కేంద్ర కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం మండల విద్యాధికారి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూవంట కార్మికులు గత 22 సంవత్సరాల నుండి విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్న రు. వారి జీవితాల మాత్రం నెలల తరబడి ఎక్కడ వేసిన గొంగడి అక్కడ ఉ న్నట్టుగానే ఉన్నది .ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించే విషయంలో నత్త నడకగా వ్యవహరిస్తుందని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వంట బకాయి 4,5 నెలల బిల్లులు జీతాలు చెల్లించాలని,రాష్ట్ర ప్రభుత్వ హామీలో భాగంగా 10,000 రూపాయల వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, సౌకర్యాలను కల్పించాలని కోడిగుడ్లను, వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని యూనిఫారం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ,ప్రతి విద్యార్థికి తరగతితో సంబంధం లేకుండా రోజుకు 25 రూపాయలు చెల్లించాలని, ప్రతి నెల 5తేదీ వరకు జీతాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అధికారుల, రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.ఈనెల 25 తేదీన జిల్లాకలెక్టర్ కార్యాలయాన్ని ఏఐటి యూసీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు బుష్పాక లింగమయ్య, ఎఐటియుసి సహాయ కార్యదర్శి రామావత్ జవహర్ లాలు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, బలుమూరి లక్ష్మయ్య, సిగ అలివేలు, తబిత ,ఎల్లమ్మ, వెంకటమ్మ, పద్మ, బల్మూరి జంగమ్మ, మీసాల రాములమ్మ, తదిరులు పాల్గొన్నారు.

# డిండిమండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ





డిండిఆగస్టు07, నిజంచెపుతాం: నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ డిండి మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయాన్ని, అదేవిధంగా మండలములో నీ తవకలాపూర్ పిఎసిఎస్ ఆధీనంలో నిర్వహిస్తున్న ఎరువుల కేంద్రాన్ని ,మండల కేంద్రంలోని ఆగ్రో ఎరువుల దుకాణాన్ని, సాయి ఎరువుల దుకాణాన్ని ,తనిఖీలు నిర్వహించి ఎమ్మార్పీల ధరలకే ఎరువులను విక్రయించాలని, ఎటువంటి అక్రమాలకు పాల్పడరాదని, ఏవైనా అక్రమాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రెహనా, ఏఈవోలు, పిఎసిఎస్ సీఈవో బాల్రెడ్డి, అంతిరెడ్డి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల సదనం లోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి...





రామగుండం ఆగస్టు 7, (నిజం న్యూస్) జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షబాల సదనం పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉ ండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలం చందంపల్లి బస్తి దావాఖానా,బాల సదనం,రంగంపల్లి లోని సఖి సెంటర్,ఓదెల మండలంలోని కొలునూరు పి.హెచ్.సి. ని,కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,బస్తీ దావాఖానాలో ఔట్ పేషెంట్ సేవలు బాగా జరగాలని అన్నారు. డెంగ్యూ,మల్లేరియా ఇలాంటి వ్యాధి లక్షణాలు గలవారికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. బాల సదనంలోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలలకు వెళ్లేలా చూడాలని,పిల్లల విద్యా ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చదువులో ముందు ఉండేలా చూడాలని, కలెక్టర్ అధికారులకు సూచించారు. సఖి కేంద్రంను ఆశ్రయించిన గృహహింస,ఫోక్సో కేసు,వివిధ సమస్యల్లో ఉన్న బాధితులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని అన్నారు. పోలీసు అధికారులతో సహకరించుకుంటూ.. ప్రతి కేసు సత్వరంగా పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. అనంతరం ఓదెల మండలం కొలనూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని,గర్భిణీ మహిళలకు ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని,పి.హెచ్.సి లో పైకప్పు మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, పీ.హెచ్.సి.డాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోవాలో పదవ జాతీయ ఓబిసి మహాసభ






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 07(నిజం చెపుతాం) ఓబీసీ పదవ మహాసభ గోవా రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఓబీసీ జాతీయ పదవ మహాసభకు దేశంలోని పలు రాష్ట్రాల నుండి వేలాది సంఖ్యలో ఓబీసీలు హాజరైనారు, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు వివిధ హెూదాలో ఉన్నటువంటి ఓబిసి మాజీ ఎంపీలు మాజీ మంత్రులు హాజరైనారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్,మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవీస్,తెలంగాణ రాష్ట్ర నుండి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ...బీసీ సంక్షేమ సంఘం పోరాటం వల్లనే తెలంగాణలో రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ ను సాధించుకున్నాము ఓబీసీల సమస్యలపై మాట్లాడతూ...తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కుల గణనను చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కేంద్రము చేపట్టాలని కచ్చితంగా ఇప్పటి వరకు జరిగినటువంటి 10 రాష్ట్రాల్లో మహాసభలు జరిగిన విధంగా మిగతా రాష్ట్రాల్లో కూడా మహాసభలను ఏర్పాటు చేసి కేంద్రాన్ని మెడలు వంచయినా సరే దేశవ్యాప్తంగా జనగణలో కుల గణనను చేపడతారని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేశవ్యాప్త అన్ని జాతీయ పార్టీల నాయకులు భువనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,భువనగిరి నియోజకవర్గం అధ్యక్షులు సాబన్కార్ వెంకటేష్,బిబినగర్ మండల నాయకులు ధర్నబోయిన మహిపాల్ ముదిరాజ్,గూడూరు భాస్కర్,మీసాల గణేష్, శ్రీనివాస్,రాజు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఛలో జనగామకు తరలిన తొర్రూరు బీజేపీ శ్రేణులు

**- జిల్లా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం**




తొర్రూరు ఆగస్టు 07(నిజం చెప్పుతాం)భారతీయ జనతాపార్టీ (బీజేపీ) రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు రాష్ట్ర రథసారథి గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారీగా పర్యటన చేస్తున్న సందర్భంగా ఈరోజు జనగామ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన నేపథ్యంలో తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ మరియు రూరల్ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు ల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలి వెళ్ళడం జరిగింది.స్థానిక గెస్ట్ హౌస్ వద్ద బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు రాష్ట్ర అధ్యక్షుడు గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించే దిశగా కారయకర్తలను కార్యోన్ముఖులను చేస్తున్నారు అని,వారు ఏ జిల్లా కు వెళ్ళినా పెద్ద ఎత్తున ర్యాలీలు చేస్తూ స్వాగతం పలుకుతూ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి తమ సంఘీభావం తెలిపేందుకు ఆసక్తి చూపుతున్నారు అని,కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తే రాంచందర్ రావు నేతృత్వంలో తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి వచ్చి కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం గా ఉన్నదని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల , వివిధ మోర్చాల మరియు బూత్ కమిటీల బాధ్యులు రంగు రాములు,కొలుపుల శంకర్,రచ్చ కుమార్, పల్లె కుమార్,ఆర్.రాజ కుమార్, విష్ణు ,సంతోష్, సందీప్, నవీన్, శివ,శ్రీనాథ్,యాకన్న, సురేష్, రవితేజ,ఛలపతి రాజ్, భాస్కర్ నాయక్, శ్రీకాంత్ , మహేష్,భషీర్, సాయి, మెండీస్ , విశాల్, రాజ్ కుమార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వ కృషి..





రామగుండం ఆగస్టు 7, (నిజం న్యూస్) అదనపు కలెక్టర్ డి.వేణుచేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ బి.వేణు తెలిపారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ బి.వేణు పాల్గొన్నారు.కలెక్టరేట్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి సమావేశం మందిరం వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలైన చేనేత కార్మికులకు, సీనియర్ నేతన్నల ను అదనపు కలెక్టర్ డి.వేణు శాలువాలతో సత్కరించి, మెమోంటోలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.వేణు మాట్లాడుతూ,చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగంలో వాడే వివిధ యూనిఫామ్,స్కూల్ పిల్లల బట్టలు, మహిళా సంఘాలకు అందించే చీరలను చేనేత కార్మికుల వద్ద ఆర్డర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారుఅనంతరం చేనేత రంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో.. జడ్పీ సీఈఓ నరేందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్,నేత కార్మికులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధురాపురం మల్కయ్యగారి కళావతిని ఆస్పత్రిలో పరామర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్ల ఆగస్ట్7, (నిజం చెపుతాం) గత నెల రోజుల నుంచి నిమ్స్ ఆసుపత్రిలోనీ అత్యవసర చికిత్స విభాగంలో (ఐసీయూ) లో చికిత్స పొందుతున్న మధురపురం గ్రామానికి చెందిన మల్కయ్య గారి కళావతినీ జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పరామర్శించారు. టీఎస్జీవో నాయకుడు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, షాద్ నగర్ రియల్టర్ గోవర్ధన్ రెడ్డి అమ్మ మల్కయ్యగారి కళావతి. ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు కోలుకుంటున్నది. మిత్రుల ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లతో కళావతి ఆరోగ్యానికి సంబంధించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు..

# హైటెక్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 07: భూపాలపల్లి కేంద్రంలోని హైటెక్ కాలనీ అంగన్వాడీ కేంద్రం సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో అంగన్వాడీ నిర్వాహకురాలు విజయలక్ష్మి తల్లిపాల వారోత్సవాలు ఉత్సాహంగా జరిపారు. ఈ తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో డాక్టర్ శారద మాట్లాడుతూ... తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు, పిండి పదార్థాలు, ప్రొటీన్లు, విటమిన్ల వంటి పోషకాలన్నీ తల్లి పాలలో సమతూకంలో ఉంటాయి. కాన్పు తర్వాత మొదటి రెండు, మూడు రోజుల్లో వచ్చే ముర్రుపాలు చాలా ముఖ్యమైనవి. భావి ఆరోగ్యానికి తొలి బీజం వేసేవి ఇవే. ఇవి ఒక రకంగా తొలి టీకా లాంటివి. ఇందులో ఉండే ఇమ్యునో గ్లోబులిన్లు బిడ్డ రోగ నిరోధకశక్తి పెంపొందటానికి తోడ్పడతాయి. ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడతాయి. ఐదారు రోజులకు పాలు కాస్త పలుచబడినప్పటికీ వాటిలో కొవ్వులు, లాక్టోజ్ బాగా ఉంటాయి. అవి బిడ్డకు మరింత శక్తినిస్తాయి. రెండు వారాల తర్వాత తల్లిపాలలో



90% నీరు.. 8% పిండిపదార్థాలు, కొవ్వులు, ప్రొటీన్లు.. 2% ఖనిజాలు, విటమిన్లు ఉంటాయి. ఇలా బిడ్డ అవసరాలకు అనుగుణంగా మారిపోయే తల్లిపాలను మించిన ఆహారం మరొకటి ఉండదనీ బాలింతలకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ కృష్ణవేణి, ఆశ రజిత, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుక జరుపుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పిఏ సీతారోజు మురళి

జడ్చర్ల ఆగస్ట్7, (నిజం చెపుతాం) సితారోజు మురళికి జన్మదిన శు భాకాంక్షలు. తెలియజేస్తూ సన్మానించడం జరిగింది ఎర్ర శేఖర్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో, సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని . ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని నా ఆశీస్సులు మీకు ఎల్లప్పుడు ఉంటాయని . ఇకముందు కూడా ఇదే ఉ త్సాహంతో సేవ చేస్తూ, ప్రజలకు సహాయం చేస్తూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ జీవితం సంతోషం, విజయాలతో నిండి ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పర్ష వేది బుజ్జి (హనుమాన్ స్ట్రీట్) చారి తదితరులు పాల్గొన్నారు



# రాబోయే 6 నెలలో 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా చర్యలు...

రామగుండం ఆగస్టు 7, (నిజం న్యూస్) జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షరాబోయే 6 నెలల కాలంలో పెద్దపల్లి జిల్లాకు,1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 6 నెలల కాలంలో మన పెద్దపల్లి జిల్లాలో 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.పరిశ్రమల శాఖ,బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ,వివిధ శాఖల పరిధిలో సమన్వయంతో వివిధ కార్యక్రమాలను అమలు చేసి,ఉపాధి కల్పించాలని అన్నారు.యువతకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు, లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు నేర్చుకున్న యువతకు 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. టాస్క్ కేంద్రం లో చేపట్టిన వివిధ కోర్సుల గురించి ప్రజలకు సమాచారం లేనందున, వీటిలో నమోదు చేసుకునే యువత స్పందన తక్కువగా ఉందని అన్నారు. టాస్క్ సెంటర్ లో అందించే వివిధ కోర్సులు,వాటి రిజిస్ట్రేషన్,ఉపాధి అవకాశాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.యువతకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించి నాణ్యమైన ఉపాధి అవకాశాలు చూపించే వివిధ శిక్షణ సంస్థలకు సంపూర్ణ సహకారం కూడా పెద్దపల్లి జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని,మన జిల్లా కు మాత్రమే పరిమితం కాకుండా




హైదరాబాదులో ఉన్న శిక్షణ సంస్థలను కూడా పరిశీలించి అక్కడ మన జిల్లా యువతకు శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాల కల్పన సాధ్యసాధ్యాల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ పరిధిలోని ఎరువులు, విత్తనాల షాపు ఏర్పాటుకు అవకాశం ఉన్నచోట కల్పించాలని అన్నారు.డ్రోన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సాగు ఉత్పత్తి పెంపు అవకాశాలు పరిశీలించాలని, దీనిలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై స్టడీ చేయాలని అన్నారు. న్యాక్ ఆధ్వర్యంలో.. శశి ప్రీతం అకాడమీ ద్వారా అందించే సినిమాటోగ్రఫీ, సౌండింగ్,వీడియో ఎడిటింగ్,డబ్బింగ్ వంటి వివిధ కోర్సులలో ఆసక్తిగల యువతకు శిక్షణ అందించి ఉపాధి కల్పించే అవకాశం పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్మికులకు రాఖీ పౌర్ణమిని,పెయిడ్ హాలిడేగా ప్రకటించాలి.. జనక్ ప్రసాద్

రామగుండం ఆగస్టు 7, (నిజం న్యూస్) సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని,రక్షాబంధన్ పండుగని జీతంతో కూడిన సెలవు దినంగా.. ప్రకటించాలని ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ యాజమాన్యాన్ని కోరారు. గాంధీ జయంతి,దసరా ఒకేరోజున రావడం వల్ల.. ఉద్యోగులు ఓ సెలవు కోల్పోయారని,దీన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.వెస్టన్ కోల్ఫీల్డ్స్ లిమిటెడ్ (డబ్ల్యూ సి ఎల్) ఇప్పటికే రక్షాబంధన్ ను పెయిడ్ హాలిడే గా ప్రకటించినట్లు ఆయన గుర్తు చేస్తూ.. సింగరేణిలో కూడా,అదే బాటలో నడవాలన్నారు.




SINGARENI COAL MINES LABOUR UNION

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుల పర్యటన

ఆలేరు ఆగస్టు 7 (నిజం చెపుతాం) జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా పర్యటనకు బయలుదేరిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు గురువారం నాడు ఆలేరు మండలంలోని బైపాస్ రోడ్డులో బీజేపీ నాయకులతో కలసి సామాజిక కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆలేరు పట్టణ బీజేపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.నాయకులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వారు చేనేత రంగ సమస్యలను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు.రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు స్థానిక కార్యకర్తలతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని



పిలుపునిచ్చారు.

# అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమైనవి

వలిగొండ ఆగస్టు 7 (నిజం చెపుతాం) అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠమైనవని డాక్టర్ తేజస్విని గురువారం వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ ప్రసవించిన తర్వాత గంటలోపు తల్లి పాలను మురుపాలు అంటారని మురుపాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని ఆ పాలను త్రాగించడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆ పాలు బిడ్డకు మొదటి టీకాతో సమానం అని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్స్, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.



# వీడిన తల్లి, ఇద్దరు చిన్నారుల హత్యల ఘటన





**- ప్రియుడే నిందితుడు**
**- కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ బిందు మాధవ్**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) ఆగస్ట్ 7: –సామర్లకోటలో సంచలనం కలిగించిన తల్లి, ఇద్దరు కుమార్తెల హత్య కేసులో ప్రియుడే నిందితుడని కాకినాడ జిల్లా పోలీసులు నిర్ధారించారు. ఈ హత్యలకు తల్లి ప్రియుడుతో ఏర్పడిన వివాహేతర సంబంధమేనని పోలీసులు తెలిపారు. ఈనెల మూడవ తేదీన సామర్లకోటలోని సీతారామ కాలనీలో నివాసం ఉండే ములపర్తి మాధురి(29, ఆమె ఇద్దరు కుమార్తెలు పుష్ప కుమారి (8), ఫైజీ జెస్సిలోనల(6)లు హత్యకు గురై రక్తపు మడుగులో పడి చనిపోయారని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎవరో ప్రవేశించి హత్య చేసి వెళ్లిపోయారని మృతురాలి మాధురి తల్లి ఎల్లా మేరీ సామర్లకోట పోలీసులకు ఫిర్యాదును అందించింది. మేరీ ఇచ్చిన ఫిర్యాదుపై సామర్లకోట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో వెల్లడైన విషయాలను తల్లి, కుమార్తెల ముగ్గురు హత్యలకు గల కారణాలను జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ గురువారం కాకినాడలో ఉన్న తన కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ సామర్లకోట కొత్తపేటకు చెందిన తలే సురేష్ ట్రక్కు ఓనర్ కం డ్రైవర్గా పనిచేస్తూ పనిచేస్తున్నాడని అతనికి మాధురితో గత రెండేళ్ల నుంచి వివాహేతర సంబంధం కలిగి ఉందని ఆమె కుటుంబ అవసరాలు తీరుస్తూ సహకరించేవారన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో మృతురాలు మాధురికి సురేష్ సుమారుగా 7 లక్షల రూపాయలను ఆమెతో పాటు, ఆమె కుటుంబ సభ్యులకు ఖర్చుపెట్టడంతో వీరి మధ్య తరచుగా వివాదాలు రేగడం మృతురాలు తన భర్త నుంచి దూరంగా తీసుకు వెళ్లిపోవాలని పేచీ పెట్టడంతో సురేష్కు విరక్తి చెందిందన్నారు. సురేష్ మాధురి వ్యవహారం అతని భార్యకు తెలియడంతో ఆమె నుంచి ఒత్తిడి అధికమవ్వడంతో మాధురిని అంతం చేయాలని నిర్ణయించుకున్నాడన్నారు. రెండో తేదీ రాత్రి 10గంటల తర్వాత మాధురి తన భర్త లేడు రమ్మని పిలవగా ఇదే అదనుగా భావించి సురేష్ అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న దుడ్డు కర్రను లారీలో నుండి తీసుకుని వెళ్లి ఇంటి గుమ్మం వద్ద వెనుక పెట్టి ఇంటిలోనికి ప్రవేశించి కొంతసేపు వీరు మాట్లాడుకున్నారన్నారు. ఆ తర్వాత సురేష్ మాధురిల మధ్య బంగారు వస్తువులు, వాషింగ్ మిషన్ కొనమని గొడవపెట్టి తిట్టగా సురేష్ అప్పటికే సిద్ధంగా ఉ ంచుకున్న దుడ్డు కర్రను వెనక గుమ్మం వైపునకు వెళ్లి పట్టుకుని వచ్చి తలపై బలంగా మోది చంపినట్లు ఎస్పీ చెప్పారు. ఆ సమయంలో కేకలు విని నిద్రనుండి లేచిన ఇద్దరు చిన్నారులు పుష్ప కుమారి, ఫైజీ జెస్సిలోనలను కూడా బలంగా తలపై బాది చంపి ఆ తర్వాత ఇంటిలో దాచి ఉంచిన బంగారు నగలు, మాధురికి చెందిన రెండు సెల్ఫోన్లు, దుడ్డు కర్రను పట్టుకుని ఇంటి వెనుక వైపు నుండి బయటకు వచ్చి లారీ ఎక్కి కాకినాడ యానం మీదుగా లారీలో వెళ్లిపోయారన్నారు. తనపై అనుమానం వచ్చిందని తెలిసి కేసు విషయంపై ఒక న్యాయవాది సలహా తీసుకోవాలని వచ్చిన సురేష్ను గురువారం సామర్లకోట షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో అరెస్ట్ చేసామని ఎస్పీ చెప్పారు. ముద్దాయి సురేష్ నుండి లారీ, 2లక్షల 50 వేల విలువ చేసే బంగారు వస్తువులు, అతను సెల్ ఫోన్, హత్యకు ఉపయోగించిన దుడ్డుకర్రను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. ఈ కేసు వేగంగా చేదనలో సహకరించిన పోలీస్ విభాగాలను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రాజు, ఎస్బి డిఎస్పి కెవివి సత్యనారాయణ, పెద్దాపురం క్రైమ్ సీఐ ఆర్ అంకబాబు, సామర్లకోట సిఐ ఏకే కృష్ణ భగవాన్, తుని ఎస్సై జే విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

# వీ ఆర్ ఎస్ హెయిర్ క్రియేషన్స్ ట్రీట్మెంట్ తో మోసపోయానంటూ టూ టౌన్ పోలీసులను ఆశ్రయించిన బాధితుడు కే.సురేష్

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 7 : తలపై జట్టు లేని చోట ట్రాన్స్ ప్లాంటేషన్ చేసి హెయిర్ రప్పిస్తామని వచ్చిన ప్రకటనతోకాకినాడ శ్రీనగర్, సీతాపతి స్వప్న సౌధ అపార్ట్మెంట్ లో ఉన్న హెయిర్ క్రియేషన్స్ కి వెళ్ళి కలిసానన్న బాధితుడురూ.98000 ప్యాకేజీతో తల రప్పిస్తామని చెప్పి తనవద్ద ఉన్న రూ.10000తో పాటు కంపెనీ వారే బజాజ్ ఫైనాన్స్ రూ.80000 చేయించి కంపెనీకి జమచేశారని చెబుతున్న బాధితుడు..సుమారు 9నెలల నుంచి ట్రీట్మెంట్ చేస్తామని టెస్టులు చేసుకుని రమ్మని చెబితే వెళ్ళిన ప్రతి సారి టెస్టులకు 3నుంచి4వేలు ఖర్చు అయ్యేదనిఈనెల 5వ తారీఖున ట్రీట్మెంట్ చేస్తామని చెప్పి తలపై ఉన్న మొత్తం చుట్టూ ఎక్కడో ఒరిస్సా నుండి తీసుకువచ్చిన బార్బర్ల చే తల మొత్తం గొరిగించారని వాపోయిన బాధితుడు ...ఇంటి నుండి బయటకు రావడానికి మానసిక క్షోభ అనుభవిస్తున్నానని కన్నీటి పర్వతమైన




బాధితుడు ఇప్పటికీ ట్రీట్మెంట్ చేయకుండా షుగర్, బీపీ ఉందని చెబుతూ తాత్సారం చేయడంతో న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించానని మీడియాతో చెప్పిన బాధితుడు సురేష్....తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన పోలీసులు ....

# బాపట్ల డివిజన్ తహశీల్దార్లతో ఆర్డీఓ గ్లోరియా సమావేశం

బాపట్ల( నిజం చెపుతాం) బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో రెవిన్యూ సమస్యలు పరిష్కరించడంతో పాటు, స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని, ప్రజా సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా తహసీల్దార్లు పనిచేసి రెవిన్యూ శాఖ కు మంచి పేరు తీసుకురావాలని తహసీల్దార్లు ను ఆదేశించిన బాపట్ల ఆర్డీఓ గ్లోరియా.



# భూమన అనుచరుల ఆగడాలు..

తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అనుచరుల ఆగడాలు శృతిమించిపోతున్నాయి. భూమన ప్రధాన అనుచరుడు చైతన్య యాదవ్ ఇటీవల ఓ వ్యక్తిపై దాడి చేయడం సంచలనంగా మారింది. కార్ డెకార్స్ కు సంబంధించిన దుకాణం తనకివ్వాలని చైతన్య యాదవ్ ఈ దాడికి పాల్పడ్డాడు. తాజాగా భూమన అనుచరుడు, వైసీపీ సోషల్ మీడియా ఇన్ఛార్జి అనిల్ రెడ్డి ఓ గిరిజన యువకుడిపై దాడి చేశాడు. తిరుపతిలో శ్రీనివాసం వసతిగృహం ముందు ఉన్న దుకాణం కాంట్రాక్టు తనకు రాసివ్వాలంటూ బాధితుడిని నిర్బంధించాడు. అతనిపై కర్రతో విచక్షణారహితంగా దాడి చేస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ గా మారింది. ఎవరినీ వదిలిపెట్టబోం: హోం మంత్రి అనితరౌడీ రాజకీయం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఏపీ హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. గిరిజన యువకుడిపై దాడి ఘటనలో నిందితులను ఇప్పటికే అరెస్టు చేశామని,

# శ్రీలంక సముద్ర జలాల్లో పట్టుబడిన మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయం





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 7 :-శ్రీలంక సముద్రచలాల్లో పట్టుబడిన మత్స్యకారులను సురక్షితంగా వారి స్వస్థలాలకు త్వరితిగతిన తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.శ్రీలంక సముద్రజలాల్లో పట్టుబడిన 4 మత్స్యకార కుటుంబాలకు గురువారం స్థానిక జగన్నాథపురం శాసనసభ్యులు వారి స్వగృహం నందు ఆర్థిక సహాయం మరియు నిత్యవసర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరానికి చెందిన పంతాడి బ్రహ్మానందం 40 లక్షలతో కేరళ నందు ఫిషింగ్ ఫైబర్ బోటును కొని రామేశ్వరం మీదుగా కాకినాడకు తీసుకువచ్చే సమయంలో జిపిఎస్ పరికరం సాంకేతిక లోపంతో ఆగస్టు 4వ తేదీన శ్రీలంక సముద్ర జలాల్లోకి చేరడంతో శ్రీలంక కోస్ట్ గార్డ్ సిబ్బంది ఫైబర్ బోటును మరియు బోటులో ఉన్న మత్స్యకారులు పంతాడి బ్రహ్మానందం, చింతా నాగేశ్వరరావు, కర్రీ నూకరాజు, కోప్పడి శ్రీనులను వారి అదుపులోకి తీసుకోవడం జరిగిందని, సమాచారం తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, సమాచారం తెలుసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శ్రీలంక అధికారులతో సంప్రదింపులు జరపడం జరిగిందని, మత్స్యకారులను త్వరలోనే సురక్షితంగా కాకినాడకు తీసుకురావడం జరుగుతుందని, నేడు శ్రీలంక సముద్రంలో చిక్కుకున్న మత్స్యకార కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించి ఒక్కొక్క కుటుంబానికి 20,000 వేలు చొప్పున 4 కుటుంబాలకు 80,000 వేల రూపాయల చెక్ లను మరియు నిత్యవసర వస్తువులను అందించడం జరిగిందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ వి. కృష్ణారావు, అసిస్టెంట్ డైరెక్టర్ కే. కరుణాకర్, ఎఫ్ డి ఓ జి. గోపి, కే ప్రకాష్, బోటు ఓనర్స్ అసోసియేషన్ నాయకులు బలసాడి రంగారావు, సంఘాని నాగేశ్వరరావు, మల్లాడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్న జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



బాపట్ల( నిజం చెపుతాం ) సీజనల్ వ్యాధులను నియంత్రించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై 11 శాఖల అధికారులతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారుప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అంటు వ్యాధులు ప్రభలే అవకాశమున్న పరిస్థితులలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. నిద్రాహారాలు మాని చిత్తశుద్ధితో పనిచేయాలని హెచ్చరించారు. ముఖ్యంగా నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, వేటపాలెం మండలాలలో అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు. డెంగ్యూ, విష జ్వరాల వంటివి ప్రబలకుండా, అన్ని పరిస్థితులు అధీనంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను విస్మరిస్తే ఉపేక్షించేది లేదన్నారు.డెంగ్యూ కేసులు నమోదైన చోట అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. చెరుకుపల్లి, నగరం, వేటపాలెం నగరం మండలాలలో 8 డెంగ్యూ కేసులు నమోదయాయన్నారు. డెంగ్యూ కేసులు పెరగకుండా అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాపిడ్ టెస్ట్ లు చేయాలని ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతం నుంచి పది కిలోమీటర్ల చుట్టూ పరిధిలో దోమల లార్వా నిర్మూలనకు స్ప్రేయింగ్ చేయాలన్నారు. మురుగునీరు, వర్షం నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయాలని, లార్వా నిర్మూలనకు గంబూషియా చేపల యూనిట్లు 100 విడుదల చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరిస్తే గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులనైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్లాస్టిక్ డబ్బాలు, టైర్లు, కొబ్బరి బొండాలను చెప్పు సంపద కేంద్రాల గాకుండా డంప్ చేస్తే చర్యలు ఉంటాయన్నారు. పారిశుధ్య కార్యక్రమాలలో నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. తాగునీరు కలుషితం గాకుండా చూడాలని, నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాలన్నారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలన్నారు. బాపట్ల జిల్లాను ఫైవ్ స్టార్ మాదిరిగా మార్చాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సమష్టి కృషితోనే అంటూ వ్యాధులు పూర్తిస్థాయిలో నిర్మూలించగలరని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశాలు ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, వైద్య ఆరోగ్యశాఖ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగానికి పూర్వ వైభవం తెస్తాం

**-కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) ఆగస్టు 7 నిజం చెపుతాం న్యూస్...చేనేత రంగానికి జవసత్వాలు తీసుకుని వచ్చి పూర్వ వైభవం తీసుకొచ్చి, వారి బతుకులో వెలుగులు నింపుతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. గురువారం స్థానిక మండల పరిధిలోని ఆదివారపు పేట గ్రామంలో 11 వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట చేనేత కార్మికుల కష్టాలు విన్న మంత్రి స్పందిస్తూ ఆదివారపు పేట, అద్దంపల్లి గ్రామాలకు చెందిన చేనేత కార్మికులను దత్తత తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తో కలిసి మగ్గాల యూనిట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేయబడిన చేనేత రంగానికి రాష్ట్ర ముఖ్య మంత్రి జవసత్వాలు తీసుకొచ్చేందుకు మగ్గానికి 200, మరమగ్గానికి 500 యూనిట్లు విద్యుత్ రాయితీని ప్రకటించడంతో జిల్లా లో 60 లక్షలు రూపాయలు దీని ద్వారా లబ్ధి చేపడు తుందన్నారు. త్రిఫ్ట రుణాలు మంజూరు చేస్తూ ఆప్కో ద్వారా విక్రయాలు మరలా పునరు ద్ధరించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు, నూలు పై సబ్సిడీ ఇస్తూ చేనేత వస్త్రాల విక్రయాలపై ఐదు శాతం జీఎస్టీ మినహాయింపు కల్పించడం జరిగిం దన్నారు. వీటికి అదనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో నేతన్న నేస్తం కింద మరో రూ. 25 వేలు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 16వ తేదీ చేనేత రంగ మంత్రి సమక్షంలో మరిన్ని సమస్యల పరిష్కారానికై సమావేశం నిర్వహించి తగు నిర్ణయాలు గైకొని, సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. చేనేత కార్మికులు కూటమి ప్రభుత్వానికి వెన్నెముకగా నిలిచారని వారి సంక్షేమానికి అన్ని విధాలుగా ముఖ్య మంత్రి ప్రత్యేక చొరవతో కృషి చేయడం జరుగుతుందన్నారు. ముద్రా ఋణాల కింద 90 మంది నేతన్నలకు మంజూరైన 45 లక్షల రుణాల మంజూరు చెక్కును పంపిణీ చేశారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి అందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చేనేత రంగానికి సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేసి ఏడాది పాటు ఉపాధి కల్పనకై నేతన్నల ఆర్థిక అభివృద్ధికి పథకాల రూ పొందించడం జరిగిందన్నారు. అలాగే 50 ఏళ్లు వయసు పైబడిన నేతన్నలకు రూ. 4 వేల పింఛన్ అందిస్తున్నామన్నారు. నూలు కొను గోలుపై సబ్సిడీ కల్పించడం క్లస్టర్ టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి వీవర్స్ శాలల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రణాళికా యుతంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చేనేత వస్త్రాలు వినియోగం పెంచడానికి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చేనేత కార్మికుల నైపుణ్యం వెలికి తీసే ఉద్దేశంతో నూతన డిజైన్ల దరఖాస్తులు ప్రభుత్వం ఆహ్వానిస్తుందన్నారు. ఒక జిల్లా ఒకే ఉత్పత్తి పథకానికి సంబంధించి కేంద్రం నుండి 26 అవార్డులకు గాను ఏపీకి 9 అవార్డులు దక్కాయని వాటిలో 4 అవార్డులు చేనేత రంగం సంబంధించిన రావడం గర్వకారణమన్నారు. ఎం ఎస్ ఎం ఈ పార్కులలో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు కేటా యించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో చేనేతల బతుకుల్లో వెలుగులు వస్తున్నాయని తెలిపారు. ఏడాది కాలం నుంచి నేతన్నలు తమ కాళ్ల మీద తామే నిలబడి, గౌరవ ప్రదమైన జీవనం సాగించేలా బృహత్తర కార్యక్రమాల కు ప్రభుత్వం నాంది పలి కిందన్నారు. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ నదుపాయం కల్పించి వారి ఆర్థిక ఉన్నతికి వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయం తరవాత అత్యధిక మంది చేనేత రంగంపై అధారపడి జీవిస్తున్నారన్నారు. లక్షలాది మంది చేనేత వస్త్రాల తయారీనే జీవనాధారంగా చేసుకున్నారన్నారు. మానవుడి కనీస అవసరాలు కూడు, గూడు, గుడ్డ అని మనకు తెలుసునని, వ్యవసాయం తర్వాత అతి పెద్ద పరిశ్రమగా చేనేత హస్తకళలకు గుర్తింపు ఉందన్నారు. పుట్టిన నాటి నుండి గిట్టే వరకు మన శరీరం మీద వస్త్రాలు తప్పనిసరన్నారు. మనం ధరించే వస్త్రాలు మన మానసిక, శారీరక, ఆర్థిక, సామాజిక, వ్యక్తిత్వ గుణాల స్థాయిని రుజువు చేస్తాయ న్నారు. పంచె కట్టులో పురుషులు, చీరకట్టులో స్త్రీలు అందంగా, హుందాగా, అకర్షణీయంగా, సాంప్ర దాయం ఉట్టిపడే విధంగా కనిపిస్తారన్నారు నేతన్న చేతుల్లో మాయాజాలం ఫలితంగా సప్తవర్ణ రంగులు వస్త్రాలకు అందాల విందులు అరబోస్తాయన్నారు . నాడు విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ చేనేత వస్త్రాలను ప్రోత్సహించడానికి సంకేతంగా గాంధీజీ నూలు వడికే రాట్నం ముందు కూర్చొని ప్రచారం చేయడం చూసామన్నారు. నాటి చేనేత వస్త్రాల నుంచి నేటి ఆధునిక సాంకేతిక యం త్రాల వినియోగం వరకు వస్త్ర పరిశ్రమ ఊహించ నంతగా అభివృద్ధి చెంద డం జరిగిందన్నారు. మంగ ళగిరి చీరలు, బెనారస్ వస్త్ర వెలుగులు, ధర్మవరం ధగ ధగలు, కోట చీరల కమనీయాలు, కలంకారీ కళాకాంతుల వస్త్ర రంగులు నేటికీ మనల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తూనే ఉన్నా యన్నారు. అనాదిగా గ్రామీణ ప్రజానీకానికి జీవనోపాధిని కల్పిస్తున్న దనీ ఒక దారపు పోగు భారతీయ సాంస్కృతిక వారసత్వ నంపదకు నిదర్శనంగా నిలుస్తున్నద న్నారు. దేశ సామాజిక- ఆర్థిక నుస్థిరాభివృద్ధికి చేనేత పరిశ్రమ ఊతం ఇచ్చిందన్నారు. స్వతంత్ర భారతంలో చేనేత హస్త కళలకు ప్రాధాన్యత చాలా ఎక్కువ న్నారు. నేతన్న కళ్లల్లో సంతోషం వర్షించా లంటే అయా కుటుంబాలు ఆర్థికంగా బలపడాలన్నారు. నాటి చేనేత పరిశ్రమ తక్కువ పెట్టుబడి, స్వల్ప శక్తి వినియోగం, కాలంతో పాటు వస్తున్న మార్పులకు అనుగుణంగా తమ డిజై న్లను మార్చడం లాంటివి సానుకూల అంశాలుగా చేసుకొని మార్కెట్లో డిమాండ్ ఉన్న చేనేత వస్త్రాల తయారీపై దృష్టి పెట్టి జీవనోపాదులను మెరుగు పరుచుకోవాలని స్పష్టం చేశారు మన మూలాలను వెతుక్కుంటూ, నదాచారాలను పాటిస్తూ, అరోగ్యకర చేనేత వస్త్రాలను ధరిస్తూ, నేతన్న కు బాసటగా నిలవాలన్నారు. ప్రభుత్వం ద్వారా సమకూర్చే సహాయ సహ కారాలను సకాలంలో అందిస్తూ అన్ని విధాలుగా అండగా భరోసాగా నిలు స్తామన్నారు ఈ కార్యక్ర మంలో చేనేత జౌళి ప్రాంతీయ సంచాలకులు ధనుంజయరావు, ఆర్డీవో దేవరకొండ అఖిల, అసిస్టెంట్ డైరెక్టర్ జౌలిశాఖ పెద్దిరాజు,తాసిల్దారు బి. మృత్యుంజయరావు, ఎంపీడీవో పద్మజ్యోతి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ సొసైటీ సెక్రటరీలు ఏ డి ఓ లు గుర్రాజు వెంకటేశ్వరరావు, డివో లు గంగరాజు, శ్రీనివాసరావు, పెద్ద ఎత్తున చేనేత కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ పోచంపల్లి నూతన మండల కమిటీ ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 07(నిజం చెపుతాం) భూదాన్ పోచంపల్లి మండలంలో కుమ్మరి శాలివాహన సంఘ భవనము నందు ఈరోజు గురువారం పోచంపల్లి మండలం నూతన మండల కమిటీని యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కో-కన్వీనర్ ఓరుగంటి గోపాల్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.భూదాన్ పోచంపల్లి మండల అధ్యక్షులు వంగూరి రాజు,గౌరవ అధ్యక్షులు శనిగారం ఇస్తారి,వంగూరి పెంటయ్య ఉపాధ్యక్షులు గుండాల లింగ స్వామి,మరిపాల రమేష్,ప్రధాన కార్యదర్శి సిలువేరు బాల నరసింహ,సహాయ కార్యదర్శి చిలుకూరి వెంకటేశం,కొల్లూరి భాస్కర్,కోశాధికారి కామిశెట్టి రాజు సభ్యులుగా వంగూరి బాలయ్య,గంగాధరి సత్తయ్య,మరిపాల సోమయ్య,నడికుడి వీరయ్య, బండారి రాములు తీగుళ్ల బాలరాజు శనిగారం రమేష్ వీరితోపాటు కుమ్మరి శాలివాహన టౌన్ అధ్యక్షులు వంగూరి పెంటయ్య ఉపాధ్యక్షులు వంగూరు బాలయ్య కార్యదర్శి వంగూరి పాండులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమమును వంగూరి పెంటయ్య సభాధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు కో-కన్వీనర్ ఓరుగంటి గోపాల్ లతో యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు గుమ్మడెల్లి రమేష్, చినగారి కృష్ణ,తాడూరి గణేష్,తాడూరి ఆంజనేయులు డిసిఎం,చినగారి బలరాం,తాడూరి రాజ్ కుమార్,జీవిలీకపల్లి విటల్,జీవిలికపల్లి వెంకటేష్,భువనగిరి మండల కమిటీ నుండి కొయ్యడ లక్ష్మయ్య లు పాల్గొన్నారు. వీరితోపాటుఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు రాష్ట్ర విభాగం నుండి రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర కుమ్మరి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు రాచకొండ కిష్టయ్య,రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య,రాష్ట్ర కుమ్మరి సంఘం వృత్తిదారుల అధ్యక్షుడు గుండాల గోవర్ధన్ మరియు భూదాన్ పోచంపల్లి మండల గ్రామాల కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నిలిచిపోయిన మోరీల మరమత్తులను వెంటనే చేపట్టాలి

**-సిపిఎం డిమాండ్**



వలిగొండ ఆగస్టు 7 (నిజం చెపుతాం)వలిగొండ పట్టణంలో పాత పోస్ట్ ఆఫీస్ వద్ద నిలిచిపోయిన ఆర్ఎంబి రోడ్డుపై గల మోరీ మరమ్మతులను వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహలు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం వలిగొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మెయిన్ రోడ్డు పై పాత పోస్ట్ ఆఫీస్ వద్ద సగం తొవ్వి నిలిపివేసిన మోరి మరమత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నరసింహలు మాట్లాడుతూ ఆర్ఎంబి అధికారుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన మోరీ పనులనువెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వలిగొండ పట్టణంలో శివసాయి ఫంక్షన్ హాల్ కి వెళ్లే మార్గంలో ఒకటి, పాత పోస్ట్ ఆఫీస్ వద్ద మరో మోరీలను తవ్వి నెలలు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కావడంలేదని దీంతో అనేకమంది ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారుల నిర్లక్ష్యం వీడి మోరీ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారంలో మండల స్థాయిలో ఉన్న అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే పట్టణంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, ఆలకుంట్ల నరసింహ, ధ్యానబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కవి పారుపల్లి నరసింహను సన్మానించిన జిల్లా కలెక్టర్

వలిగొండ ఆగస్టు 7 (నిజం చెపుతాం) జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని జౌళిశాఖ ఏడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని చేనేత రంగంలో విశేష కృషి చేసిన నేతన్నలకు సన్మానం చేసి మెమొంటో అందజేశారు. వలిగొండ మండల కేంద్రానికి చెందిన నేషనల్ పద్మ అవార్డు, మహాకవి నన్నయ్య నేషనల్ అవార్డు గ్రహీత కవి పారుపల్లి నరసింహను జిల్లా కలెక్టర్ మెమొంటో శాలువాతో సత్కరించారు.




# ఈదమ్మ తల్లి మాంధాత దేవతల అభిషేకం

డిండి ఆగస్టు 07, నిజంచెపుతాం : డిండి మండలం వావిల్ కోల్ గ్రామపంచాయతీ వడ్డెర గూడెం లో కొలువైన ఇదమ్మ తల్లి మాంధాత దేవతల అభిషేకం పూజా కార్యక్రమం గురువారము రోజు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు ఈ పూజా కార్యక్రమంలో పిల్లలు గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షుడుఓర్సు ముత్యాలు మాట్లాడుతూ ఆ తల్లి చల్లని చూపు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు, ఈ పూజ కార్యక్రమములో అంజయ్య మాజీ ఎంపీటీసీ భత్తుల శీను మాజీ సర్పంచ్ వెంకటయ్య లక్ష్మీనారాయణ వెంకటేష్ వెంకటయ్య శీను అంజయ్య జగన్ రమేష్ సహదేవ తదితరులు పాల్గొన్నారు



# జడ్చర్లలో జబర్దస్త్ వర్షం

జడ్చర్ల ఆగస్ట్7, (నిజం చెపుతాం) పట్టణంలో సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వెంకటరమణ టాకీస్ నుండి చౌరస్తా వరకు భారీ వరద రోడ్డుపైకి రావడంతో వాహనాలు రాకపోకలకు చాలా అంతరాయం కలిగింది ద్విచక్ర వాహనాలు సైతం నీట మునిగి జనాలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయి దీనిపై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు



# మీ మోసపూరితమైన రాజకీయాలలో ముస్లింలను లాగడం తగదు

**- అహ్మద్ ఖాన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ.**



మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 07,( నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకై ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ధర్నా విషయంలో, కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడం చేతకాక ,బిజెపి పార్టీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ముస్లిం లను టార్గెట్ చేసి మాట్లాడడం మంచి పద్ధతి కాదు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ పార్టీ ఈ ధర్నా చేస్తుందనడం ఇద్దరు కేంద్ర మంత్రులకు తగదు. బిజెపి పార్టీకి ముస్లింలను తలుచుకొనిదే పూట గడవని పరిస్థితి.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కాక,మూడు శాతం మాత్రమే ఇస్తుంది.అది కూడా ముస్లిం మతానికి కాదు, ముస్లిం మతంలోని అత్యంత వెనుకబడిన 14 రకాల వర్గాల వారికి. ఈ విషయం బిజెపి పార్టీ నాయకులు తెలియంది కాదు. కానీ ఎదుటి పార్టీని విమర్శించడానికి ఎలాంటిఅంశం దొరకనప్పుడు కేవలం ముస్లింల అంశం లేవనెత్తి ముస్లింలను టార్గెట్ చేయడం బిజెపి నాయకులకు అలవాటే.రేపు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వచ్చినా, అందులో నుండి ముస్లిం మతానికి కాక ,ముస్లింలలో కొన్ని అత్యంత వెనుకబడినవర్గాలకు మాత్రమే కొంత శాతం పెరిగే అవకాశం ఉంది. ఈ విషయంపై ముందు అవగాహన పెంచుకోవాలి. బాధ్యత రాహిత్యంగా ముస్లింలను బద్నాం చేయడం మంచి పద్ధతి కాదు. నాలుగైదు కులాలు తప్పించి,బీసీ కులాలలో అత్యంత దయనీయంగా ఇప్పటికి చాలా కులాలు ఉన్నాయి. ఈ 42శాతం రిజర్వేషన్ల ద్వారా వారికి కొంతలో కొంత మేలు జరిగే అవకాశం ఉంటుంది.నిజంగా మీకు బీసీల మీద ప్రేమ ఉంటే ,42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడండి. బీసీలకు న్యాయం చేయండి. బీసీలకు అన్యాయం చేసే ఉద్దేశంతో ముస్లింలను టార్గెట్ చేయడం, బీసీలకు అన్యాయం చేసినట్టు అవుతుంది.బాధ్యతాయుతమైన పదవులలో ఉన్న బిజెపి పార్టీ కేంద్ర మంత్రులు దయచేసి ఈ విషయాన్ని గమనించాలి. ఈ కేంద్ర మంత్రుల అవగాహనరాహిత్యం తెలియక, అది నిజమే అనుకొని,ప్రతి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కూడా ఇదేవిధంగా ప్రెస్ మీట్ లు పెట్టడం, ముస్లింలను టార్గెట్ చేయడం సరైన పద్ధతి కాదు.

# మహబూబాబాద్" షీ టీం",భరోసా అవగాహన సదస్సు

**- మహబూబాబాద్ జడ్పీహెచ్ఎస్ కంకర బోర్డ్ హైస్కూల్ నందు,**




మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 07, (నిజం చెప్తాం న్యూస్).మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా జడ్పీహెచ్ఎస్ కంకర బోర్డ్ హైస్కూల్లో గురువారం మహబూబాబాద్ " షీ టీం" భరోసా, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్,డ్రగ్స్, మత్తు పదార్థాలు, మైనర్ డ్రైవింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చునిమహబూబాబాద్ సి టీం ఎస్సై సునంద అన్నారు. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ మహబూబాబాద్ లో దాదాపు 220 మంది విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో నిర్వహించినారు.విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు.మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు.మా షీ టీం మొబైల్ నెంబర్స్ వాట్సాప్ నెంబర్స్ 8712656935 ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రులతో మరియు కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని పేర్కొన్నారు.ఆపద లేదా అత్యవసర సమయంలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవల కూడా వినియోగించుకోవాలని కోరారు.మత్తు పదార్థాలు గంజాయి శరీరానికి హాని చేయడంతో పాటు జీవితాలను అంధకారులోకి నెట్టివేస్తాయని పేర్కొన్నారు ఈ క్షణం చేసే తప్పుతో జీవితాంతం కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తుందని పేర్కొన్నారు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి మానుకోలేని పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వం ద్వారా నిర్వహించబడే డి అడిక్షన్ సెంటర్లో ఉచితంగా కౌన్సిలింగ్ ఇస్తారని పేర్కొన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ గుట్కాలు వంటివి వినియోగించకూడదని చెడు అలవాట్లకు బానిసలు కాకూడదు అని వారు సూచించారు. ఇలాంటి మత్తు పదార్థాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. మత్తు పదార్థాల సాగు, వినియోగం, విక్రయాల గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని షీ టీం ఎస్సై సునంద పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ మాలోత్ %శ్రీ% కోటియా నాయక్, హైస్కూల్ అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, సౌభాగ్య, రమేష్భరోసా స్టాఫ్ జోష్ణ, రేణుక పాల్గొన్నారు.

# గోవాలో జరిగిన జాతీయ ఓబీసీ మహాసభలో మాట్లాడుతున్న వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 7(నిజం న్యూస్) గోవా రాష్ట్రంలో ఆగస్టు 7న గురువారం అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు 2 నిమిషాల సమయం కల్పించినట్లు తెలిపారు. మహాసభ లో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ 2023 ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బిసి కుల గణన చేపట్టి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టి నివేదికను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను బిజెపి ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా గోవా లో జరుగుతున్న ఓబీసీ సమావేశంలో నాకూ




అవకాశం కల్పించిన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జీ చెన్నూరి రవి ముదిరాజ్, చెన్నారావుపేట మండల నాయకులు మరుపల వీరస్వామి, మేరుగు శంకర్ లింగం, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, గుండు బాబ్జీ, మద్దెల కొమురయ్య మీరాల కుమారస్వామి, కంచ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు మున్సిపాలిటీ మూడో వార్డులో డ్రైనేజీ సైడ్ కాలువను ఏర్పాటు చేయాలి

తొర్రూరు ఆగస్టు 07(నిజం చెప్పుతాం) తొర్రూరు మున్సిపాలిటీ 3 వార్డ్ పరిధిలో డ్రైనేజ్ కాలువ లేక సీసీ రోడ్డుపై మురుగునీరు ప్రవహించడంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు తక్షిణమే మున్సిపాలిటీ కమిషనర్ స్పందించి సిసి రోడ్ కింద నుంచి డ్రైనేజ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకోగలరు. వర్షపు నీరు ఇండ్ల నుంచే వచ్చేటువంటి డ్రైనేజీ నీరు మురుకునీరు పక్కన ఉన్నటువంటి వ్యర్థ పదార్థాలు చెత్తాచెదారం ఇక్కడ ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో చెత్త ఏర్పడడం వలన మురుకునీరు వచ్చి ఇక్కడ స్టోరేజ్ అవ్వడం వలన దోమలు ఈగలు విపరీతమైన అటువంటి వ్యర్థ పదార్థాలు ఉండడం వలన ఈ వార్డు ప్రజలకు అనారోగ్యానికి గురవడం జరుగుతుంది. కావున మున్సిపాలిటీ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సైడ్ కాలనీ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని ఈ వార్డు ప్రజలు అందరూ చెందుతున్నారు. తక్షిణమే డ్రైనేజీ సైడ్ కాలవ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఎస్ హెచ్ ఆర్ సి ఆదేశాలతో విద్యుత్ అధికారుల పైన చర్యలు

జడ్చర్ల ఆగస్టు7, (నిజం చెపుతాం) జడ్చర్ల పట్టణంలో జూన్ 4వ తేదీన బి శ్రేయన్(10) సరస్వతి నగర్ పార్క్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర కరెంటు షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటనలో న్యాయం చేయాలంటూ శ్రేయాన్ తండ్రి బొక్క రాఘవేందర్ జూన్ 13వ తేదీన ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. దీంతో శ్రేయాన్ మృతి పై వివరణ కోరుతూ జస్టిస్ షమీం అక్తర్ జూన్ 23న ట్రాన్స్కో అధికారులకు నోటీసులు ఇచ్చారు అధికారులు స్పందించకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు దీంతో అధికారులు విచారణ జరిపి ఎస్ హెచ్ ఆర్ సి ఆదేశాల మేరకు ఎస్ ఈ రమేష్ గురువారం స్థానిక లైన్మెన్ మధు ను సస్పెండ్ చేస్తూ ఏఈ ఏడి డిఈ లకు సోకజ్ నోటీసులు ఇస్తూ నోటీసులు జారీ చేశారు భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు అలాగే ఎక్కడైనా ట్రాన్స్ఫార్మర్ లు ప్రమాదకరంగా ఉంటే రాతపూర్వకంగా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఇచ్చినట్లయితే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు అలాగే ఎస్ హెచ్ ఆర్ సి ఆదేశాల మేరకు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుండి శ్రేయాన్ కుటుంబానికి 5 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని ఆదేశించింది2

# డి.ఎస్.పి గండ్రతి మోహన్ కుటుంబాన్ని పరామర్శ

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 07: డి.ఎస్.పి గండ్రతి మోహన్ మాతృమూర్తి పాపమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి పాపమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించిన టీఎస్ జేయు భూపాలపల్లి జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, సుల్తానాబాద్ మాడిశెట్టి సాంబయ్య, తోకల విజయేందర్ రెడ్డి, కిషోర్ కుమార్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# ఈవీఎంల గోదాముకు కట్టుదిట్టమైన భద్రత

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 07 (నిజం చెపుతాం)గురువారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ధనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గురువారం నెలవారి తనిఖీ లు చేసినట్లు




వివిధ రాజకీయ వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# చట్ట ప్రకారం నిబంధనలు పాటిస్తేనే మిల్లూలకు అనుమతి






**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 07 (నిజం చెపుతాం) గురువారం అదనపు కలెక్టర్ పెద్దమందడి మండలములో పర్యటిస్తూ మోజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బాయిల్డ్ రాయిస్ మిల్లును పరిశీలించారు.మిల్లు స్థాపనకు అనుమతి మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా, ఆయన మిల్లు యజమానులతో మాట్లాడి, అన్ని భద్రతా ప్రమాణాలు మరియు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పత్తులకు రైతులకు సరైన ధర లభించడంలో ఇటువంటి మిల్లులు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. అయితే పర్యావరణ పరిరక్షణకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అనంతరం పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిని సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిపై అధికారులతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు.

**రికార్డు రూమ్ పరిశీలన మరియు సూచనలు....**

అనంతరం అదనపు కలెక్టర్ రికార్డు రూమ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అన్ని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పౌర సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఆయన వెంట డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ సరస్వతి తదితరులు ఉన్నారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 07 (నిజం చెపుతాం)గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో ఉన్న రాజారామ్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



చేశారు. దుకాణంలో ఎరువుల నిల్వకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు. ప్రతి ఎరువుల దుకాణం ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ను సూచించారు. యూరియా నిలువలు, డి.ఎ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర కలెక్టర్ హనుమంతరావు

ం

రాజపేట,ఆగస్టు7 (నిజంచెపుతాం) గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకే పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం దూదివెంకటాపురం గ్రామంలో పల్లె నిద్ర చేశారు.గురువారం ఉదయం అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా యంత్రాంగంతో గ్రామంలో పర్యటించి



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యలు పరిష్కరిస్తారని వారికి హామీ ఇచ్చారు.అనంతరం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు.గ్రామస్తుల కోరిక మేరకు బస్సు సర్వీసును పునరుద్ధరించారు, గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం పాల్గొని మొక్కలు నాటారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి అసెంబ్లీలో పాల్గొన్నారు.విద్యార్థులు ఇంగ్లీషులో స్పీచ్ ఇవ్వడంతో కలెక్టర్ వారిని అభినందించి, విద్యార్థులకు ఇంగ్లీషులో విద్యార్థులకు మంచి నైపుణ్య శిక్షణ ఇస్తున్నందుకు ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి నైపుణ్యంతో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు ఆలోచించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈత చెట్ల ప్లాంటేషన్ స్థానిక గౌడ కులస్తుల తో కలిసి ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కరరావు, జెడ్పి సీఈవో శోభారాణి,డీఆర్డిఓ నాగిరెడ్డి, డిఎంహెచ్ వో మనోహర్,జిల్లా వ్యవసాయ అధికారి నీలిమ, మత్స్య శాఖ ఏడి రాజారాం,ఫారెస్ట్ అధికారి పద్మజ,ఎక్సైజ్ శాఖ సూపరెడ్డెంట్ విష్ణుమూర్తి,డిపిఓ సునంద మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



చందుర్తి ఆగష్టు 07(నిజం న్యూస్): చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశ వర్కర్ గసికంటి జ్యోతి మాట్లాడుతూ, పుట్టిన బిడ్డకు ముర్రిపాలు తాగించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు.అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్ కలిసి తల్లుల ఇళ్లను సందర్శించి తల్లిపాల వారోత్సవాల ప్రాధాన్యతను వారికి క్లుప్తంగా వివరించారు.ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్తులకు సూచించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమని చెప్పుకొచ్చారు.అనంతరం అంగన్వాడీ సిబ్బంది గ్రామానికి చెందిన పోతుగంటి రఘుపతి పద్మ కూతురు పూజిత కు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పుష్పలత. ఎంపీ పిఎస్ రజిత,ఎ ఎన్ ఎం వజ్ర ఆశ జ్యోతి తల్లులు ఆశా వర్కర్ గసికంటి జ్యోతి తో పాటు తల్లులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి







**- జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని**
**- తల్లిదండ్రులకు,స్కూల్ టీచర్స్ కు,మీ స్వగ్రామానికి మంచి పేరు తేవాలి**
**- రూ.40 వేల నగదు బహుమతుల ప్రదాత పందెం సుఖేందర్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 07 (నిజం చెపుతాం)విద్యార్థులు క్రమశిక్షణతో విద్య సభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని అన్నారు.గోపాల్ పేట మండల కేంద్రం హైస్కూల్ లో విద్యార్థుల టాలెంట్ మరియు బహుమతుల సభను ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని,బహుమతుల దాత పందెం సుఖేందర్ రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హెడ్మాస్టర్ రాందేవ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ప్రయోగాత్మకమైన విద్యను నేర్చుకున్నప్పుడే మేలు జరుగుతుందన్నారు.బహుమతుల ప్రదాత పందెం సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ విద్యార్థులకు ఆహ్లాదకరమైన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను నేర్చుకుంటున్న విద్యార్థులు తల్లి దండ్రులకు స్కూల్ టీచర్స్ కు, మీ స్వగ్రామానికి మంచి పేరు తీసుకరావాలని, ఎంత కష్టంగా ఉన్న ఇష్టంగా చదువుతే భవిష్యత్తులో ఎదుగుతారని అన్నారు.అనంతరం ఏదుల,గోపాల్ పేట మండలం విద్యార్థులకు మండల స్థాయి 10వ,తరగతి మ్యాథ్స్,ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రధానం చేశారు.మండల విద్యాదికారి ప్రభాకర్ మాట్లాడుతూ... పందెం సుఖేందర్ వారి తాత గతంలో ఎద్దుల బంగారు రెడ్డి దాతగా నిలిచిపోయారని ప్రస్తుతము వారి మనుమడు పందెం సుఖేందర్ రెడ్డి కూడా ఆనవాయితీగా దాత లక్షణాలు వచ్చాయని వారిని కొనియాడారు. విద్యార్థులు సెలవుల్లో సమయం వృధా చేయకుండా చదువుపై శ్రద్ధ చూపడం వల్ల ఎంతో భవిష్యత్తు ఉన్నాయని అన్నారు. బహుమతుల దాత పందెం సుఖేందర్రెడ్డిని ఎంఈఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అలాగే జడ్జీలు,కేశవులు, విష్ణువర్ధన్ టీచర్స్ ను బహుమతుల దాత పందెం సుఖేందర్ రెడ్డి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఏదుల, గోపాల్ పేట మండలాల నుండి వచ్చిన హెడ్మాస్టర్స్ టీచర్స్ ఉన్నారు.

# తల్లిపాల ద్వారానే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 07 (నిజం చెపుతాం)ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాల నేపథ్యంలో గురువారం ఎం సి హెచ్ లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాల ద్వారానే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, కాబట్టి మొదటి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. బిడ్డలకు తల్లిపాల ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు తప్పనిసరి అని, ఆ తర్వాత కూడా ఇతర ఆహారంతో పాటు ఇవ్వవచ్చు అని చెప్పారు. తల్లిపాలతో పిల్లలకి ఎన్నో రకాల పోషకాలు అందుతాయని తెలిపారు.కేవలం బిడ్డకు మాత్రమే కాకుండా తల్లికి కూడా పాలు ఇవ్వడం వల్ల మంచి లాభాలు ఉన్నాయని చెప్పారు. బిడ్డతో ఎమోషనల్ బాండింగ్ పెరగడమే కాకుండా, రొమ్ము క్యాన్సర్ ముప్పును నివారించవచ్చని తెలిపారు. కాబట్టి తల్లులు ఈ విషయంపై దృష్టి పెట్టాలని సూచించారు. డాక్టర్లు సైతం కేవలం చికిత్సకి పరిమితం కాకుండా సమాజంలో ఇటువంటి విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించే చర్యలు కూడా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించిన వైద్యులకు కలెక్టర్ అభినందించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వైద్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా “డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు” అంటూ తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా వైద్య విద్యార్థులు చేపట్టిన నాటక కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. పలు వార్డులను తనిఖీ చేసిన కలెక్టర్.ఎంసిఎచ్ సందర్భంగా భాగంగా కలెక్టర్ ఆసుపత్రిలోని పలు వార్డులను తనిఖీ చేసి వైద్యుల అటెండెన్స్ తనిఖీ చేశారు. ఎదుగుదల సరిగా లేని బిడ్డలను మెరుగుపరిచే ఎన్ ఆర్ సి విభాగాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అడ్మిషన్స్, ఒపీ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అంగన్వాడీల నుంచి ఎన్ ఆర్ సి కి ఎంతమందిని పంపిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఎదుగుదల సరిగా లేని బిడ్డలను ఎన్ ఆర్ సి కి అడ్మిట్ చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ ఆర్ సి విభాగం వినియోగాన్ని ఇంప్రూవ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నవజాత శిశువుల ఇంక్యుబేటర్ గదిని పరిశీలించిన కలెక్టర్ సదుపాయాల గురించి ఆరా తీశారు. ఆస్పత్రి లో రోగులను కింద కూర్చోకుండా అదనపు బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, జిజీహెచ్ సూపరిండెంట్, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, రామచందర్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బీజేపీ పార్టీ కార్యకర్తల సమ్మేళనం







**- తెలంగాణలో ప్రజలు బీజేపీ పార్టీని స్వాగతిస్తున్నారు**
**- కాంగ్రెస్ ఢిల్లీలో చేపట్టిన బీసీ రిజర్వేషన్ల స్వార్థ పూరిత రాజకీయం**
**- మైనార్టీల రిజర్వేషన్ లు సమర్థనీయం కాదు.**
**- జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం**
**- కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు**
**-బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్ట్ 07 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారని డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం సాధ్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎం.రామచంద్ర రావు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుని తొలిసారిగా రాష్ట్ర అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు విచ్చేసిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బిజెపి పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పార్టీ శ్రేణులు భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం పట్టణంలోని స్థానిక ఎమ్.ఎన్.ఆర్ గార్డెన్ లో నిర్వహించిన బిజెపి పార్టీ సంస్థగత సమావేశంలో అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నారని రాబోయే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండాను ఎగరవేస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీల ఓట్ల మోసం చేయడానికి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఢిల్లీలో జంతర్ మంతర్లో నిర్వహిస్తున్న ధర్నా బీసీలను మోసం చేయడానికేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో బీసీలకు మంత్రుల ఎంతమందికి ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.జాతీయ స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీలపై రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ,కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖార్గే గైరైజర్ కావడమే దీనికి నిదర్శనం అన్నారు.బీసీ రిజర్వేషన్ లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం సమర్ధనీయం కాదని అన్నారు.ఆరు దశాబ్దాలు పైగా భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు విస్మరించిందని ఆయన ప్రశ్నించారు. కేవలం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని బీసీ రిజర్వేషన్లు తెరపై తెచ్చిందని కేవలం బూటకమని తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజలకు అర్థం చేసుకున్నారని అన్నారు. చేనేత దినం కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వము చేనేత రంగంలో వారి సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వము కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్,రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి,కాసం వెంకటేశ్వర్లు,ప్రేమేందర్ రెడ్డి,పాశం భాస్కర్,జగన్మోహన్ రెడ్డి,పడాల శ్రీనివాస్,తాడూరు శ్రీనివాస్,జిల్లా నాయకులుచందుపట్ల వెంకటేశ్వరరావు,వేముల అశోక్,చందా మహేందర్ గుప్తా,మాయ దశరథ,పట్నం కపిల్,జనగాం న ం ్ స ి ం ఎ ్ ా చారి,శ్రీశైలం,లక్ష్మీ,రోజా,కవిత,పద్మ,అనురాధ,అరుణ,యువ మోర్చ కోటి,అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న బీసీ రాజ్యాధికారంలో మహిళల పాత్ర కీలకం

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు నాగారం కొమరవ్వ**

చందుర్తి ఆగష్టు 07 (నిజం న్యూస్):రాజన్న సిరిసిల్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు నాగారం కొమరవ్వ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా రాజన్న సిరిసిల్ల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు బీసీ మండల నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరై, బీసీ ఐక్యత, మహిళల సామాజిక-రాజకీయ పాత్రపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా నాగారం కొమరవ్వ మాట్లాడుతూ,బీసీ హక్కుల సాధనలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, ఈ రాఖీ పండుగను పురస్కరించుకుని మహిళల మధ్య బంధాన్ని మరింత బలంగా తీర్చిదిద్దాలని తెలిపారు. రేపటి బీసీ రాజ్యాధికారంలో మహిళల పాత్ర గొప్పదిగా ఉండాలి ఆకాంక్షించారు.మహిళా నాయకులు తమ



సోదరులకు రాఖీలు కట్టి, ప్రేమ, ఆత్మీయత, బాధ్యతల బంధాన్ని పరస్పరం పంచుకునే రాఖీ పండగ గొప్పదనాన్ని తెలియజేప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, యువత, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్కల స్వైర విహారం

**- భయబ్రాంతులకు గురవుతున్న ప్రజలు**
**- పట్టించుకోని అధికారులు**

చందుర్తి ఆగష్టు 7(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో పిచ్చి కుక్కలు భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇంతకముందు సుమారు 15 మంది వరకు కుక్కల దాడికి బలి అయ్యారు అయినా సరే అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. గ్రామ పంచాయితీకి కూత పెట్టు దూరంలోనే పిచ్చి కుక్కలు దాదాపు 20 కుక్కలు రహదారిపై వెళ్లే ప్రజలను పిల్లలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇంటి నుండి బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు...




# జాబ్ మేళా అవకాశాలను అభ్యర్థులు సీరియస్‌గా తీసుకోవాలి






**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**

కాకినాడ, ఆగస్టు 7 (నిజం ప్రతినిధి):జిల్లాలో నిర్వహిస్తున్న జాబు మేళాల అవకాశాలను అభ్యర్థులు సీరియస్ గా తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. గురువారం వికాస ఆధ్వర్యంలో కాకినాడ ఇంద్ర పాలెం ఐడియల్ కళాశాలలో కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సహకారంతో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, ముఖ్య అతిథులుగా హాజరై మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళాను విజయవంతం చేసేందుకు గత వారం రోజులుగా గౌరవ శాసనసభ్యులు వారి బృందం అహర్నిశలు శ్రమించారన్నారు. వికాస టీమ్, మరియు ఇతర ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. అనేక వ్యయ ప్రయాసలతో ఈ జాబు మేళాలు నిర్వహిస్తున్నామన్నారు.నిజంగా ఉద్యోగం అవసరం ఉండి ఆసక్తి ఉన్నవారే ఈ జాబ్ మేళాలలకు హాజరు కావాలన్నారు. కేవలం టైం పాస్ కోసమో, సరదా కోసమో కాకుండా, నిజంగా ఉద్యోగం చేయాలనే ఆసక్తి, అవసరం ఉన్నవారు మాత్రమే జాబ్ మేళాలకు రావాలని ఆయన కోరారు. హైదరాబాదు, చెన్నై వంటి నగరాల్లో ఉద్యోగం వస్తే వెళ్ళడానికి సిద్ధంగా లేని వారు, కేవలం ఇంటర్వ్యూ అనుభవం కోసం వచ్చి ఇతరుల అవకాశాలను దెబ్బతీయవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టంగా సూచించారు. అనవసరంగా సంఖ్యను పెంచి, జాయిన్ కాని వారి వల్ల కంపెనీల సమయం, నిర్వాహకుల శ్రమ వృధా అవుతుందన్నారు. ఇది తమ తోటి స్నేహితులు, కొలీగ్స్ భవిష్యత్తుకు సంబంధించిన విషయమని అభ్యర్థులు గుర్తించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించి, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వికాస పీడి కె.లచ్చారావు మాట్లాడుతూ కాకినాడ ఐడీల్ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 35 కంపెనీల ప్రతినిధులు హాజరవ్వడం జరిగిందన్నారు. 1200 ఉద్యోగులకు నిర్వహించిన ఈ జాబ్ మేళాలు 1150 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ కంపెనీలకు ఎంపికైన 648 అభ్యర్థులకు కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ చేతుల మీదుగా నియమక పత్రాలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐడీల్ కళాశాల ప్రిన్సిపల్ టీ.సత్యనారాయణ, కరస్పాండెంట్ పీఎస్ఎస్.కిరణ్, డైరెక్టర్ ఎం.రంజిత్, వికాస సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల ఆర్జీలను దాతృత్వంతో పరిష్కరించాలి



**- సి ఎం ఓ చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్.**

కాకినాడ, ఆగస్టు 7 (నిజం ప్రతినిధి) ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా వివిధ సమస్యల పరిష్కారం కోరకు ప్రజల నుండి అందిన అర్జీలను దాతృత్వంతో పరిష్కరించాలని సీ ఎం ఓ చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నారావు సూచించారు. గురువారం వెలగపూడి సీ ఎం ఓ కార్యాలయం నుండి కాకినాడ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాపిర్యాదుల పరిష్కార వ్యవస్థపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలు నుండి జిల్లా రెవెన్యూ అధికారి జె .వెంకట్రావు, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వాసుదేవరావు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు . మండల స్థాయి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చీఫ్ గ్రీవెన్స్ అధికారి చిన్నారావు మాట్లాడుతూ ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను దాతృత్వం తో పరిష్కరించాలని ఆయన సూచించారు . అధికారి వద్దకు సామాన్య ప్రజలు వచ్చి వారి సమస్యను స్వేచ్ఛగా చెప్పుకుని పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన అన్నారు. సామాన్య ప్రజలు సమస్యను పరిష్కరించిన ఉద్యోగికి ఎంతో మానసిక తృప్తి కలుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో బాగా పనిచేసిన అధికారులను గౌరవించడం, బాగా చేయని అధికారులను శిక్షించడం జరుగుతాదని ఆయన అన్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వచ్చిన దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరించా లో వాటి గురించి వివరించారు. దరఖాస్తు చూసిన వెంటనే ఆ గ్రీవెన్స్ పరిశీలించి గ్రీవెన్స్ దారుని సమస్య ను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. క్రింది స్థాయి అధికారులకు బదలాఇంచ వద్దని ఆయన సూచించారు. గ్రీవెన్స్ దారులతో పొలైట్ గా , సానుకూల దృక్పథంతో మాట్లాడాలని, ఎండార్స్మెంట్ వేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించి వేయాలని ఆయన సూచించారు. సమస్య పరిష్కరించిన తదుపరి ఆ విషయం గ్రీవెన్స్ దారుని కి అందజేసి అతని నుండి సంతృప్తి పొందే విధంగా పరిష్కారం చేయాలని ఆయన సూచించారు . పరిష్కరించిన గ్రీవెన్స్ లను జిల్లా స్థాయిలో నియమించిన నోడల్ అధికారి ఆడిట్ చేస్తారని, తదుపరి దానిని జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేస్తారని, మరలా దానిని సీఎంఓ స్థాయి లో ఆడిట్ చేస్తుందని ఆ సమస్యను సక్రమంగా పరిష్కరించక పోయినట్లయితే సంబంధిత అధికారికి మేమో జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు , కలెక్టర్ కార్యాలయ సెక్షన్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుడు దునే శ్రీనివాస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... ఆగష్టు 7..నిజం చెపుతాం న్యూస్.. భారతీయ జనతా పార్టీ రామచంద్రపురం మండల అధ్యక్షుడు దునే శ్రీనివాసు ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలం, పట్టణంలో పలు పోలింగ్ బూత్ లలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అజాతీకా అమృత మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ రూపొందించారన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 9నుండి 15వరకూ తిరంగా ర్యాలీలు, కాగడాల ప్రదర్శనలు చేపడతామన్నారు. అలాగే ఆగస్టు 15వతేదీన ప్రతి ఇంటిపై జాతీయ జండాను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు .కార్యక్రమలో ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొట్టువాడ హరిబాబు, స్వచ్ఛభారత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సలాది సతీష్ నాయుడు,సీనియర్ నాయకులు బుల్లబ్బులు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ యువసేన స్వంచ్ఛద సేవా నిధి

గార్ల, ఆగస్టు 7, నిజం న్యూస్: - గార్ల మండలం రాంపురం గ్రామం కు చెందిన శ్రీమతిపలీమల,ఋశేశ్వరిప్రైవేటు పాఠశాల నందు టీచర్ గా పని చేస్తూ వారి ఇద్దరు కుమారులను పోషిస్తూ జీవనం కోనసాగిస్తున్నారు.ఆమే పెద్ద కూమరుడు పలీమల, శ్రీనివాస్ ఐఐటీ, ప్రవేశపరీక్షలో ఎటువంటి కోచింగ్ సెంటర్ వెళ్ళకూండా ఇంటి వద్ద చదువుకోనిఐఐటీ మద్రాస్ లో సీట్ సంపాదించడం జరిగింది.ఐఐటి మద్రాస్, కాలేజ్ గవర్నమెంట్ కు సంబంధించినది కానీ హాస్టల్ ఫీజు దాదాపు 40 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందనీ గణేష్ యువసేన ఆలోచించి, పేదవారికి ఇలాంటి వారికి సహకారం చేయాలని ఆలోచనతో అర్థిక పరిస్థితి శ్రీనివాస్ కుటుంబ అంతంత మాత్రమే ఉన్నందున ఇలా చదువుపై అమిత ఆసక్తి గల విద్యార్థికి అండగా గార్ల గణేష్ యువసేన నిలిచి అట్టి కుటుంబాన్ని పిలిపించి, ప్రోత్సహించాలనే సంకల్పంతో నెలకొల్పిన గణేష్ యువసేన స్వంచ్ఛద సేవా నిధి నుండి వారికి పదివేల రూపాయల అర్థిక సహాయం ఈరోజు



అందించడం జరిగినట్లు యువసేన నాయకులు కట్ట రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కత్తి బాలరాజు, కోటా ఉత్తరయ్య, కమల్ కుమార్ అగ్రవాల్,గౌరవ్ అగర్వాల్,జిల్లా నాగరాజు, కొదుమూరి రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025







కాకినాడ, ఆగస్టు 7 (నిజం ప్రతినిధి): బుధవారం జరిగిన మ్యాచ్ జూనియర్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025 లో భాగంగా బుధవారం కాకినాడ క్రీడా మైదానంలోని ఆస్ట్రోటర్స్ హాకీ ఫీల్డ్ లోని ఆరు మ్యాచులు జరిగాయి. బుధవారం జరిగిన మ్యాచులకు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జీఎం బి.కిరణ్ కుమార్, కాకినాడ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీ.త్రీనాథ్, చేయూత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఎం.రావి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మ్యాచులను వీక్షించారుఅస్సాం వెర్సెస్ మణిపూర్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో మణిపూర్ 3-1తో విజయం సాధించింది. కేరళ వెర్సెస్ ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఉత్తరాఖండ్ 7-0తో ఘన విజయం సాధించింది. హిమాచల్ వెర్సెస్ బీహార్ జట్ల మధ్య జరిగిన మ్యాచు 1-1 స్కోర్‌తో డ్రాగా ముగిసింది. తమిళనాడు వెర్సెస్ అరుణాచల్ ప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో తమిళనాడు 5-0తో విజయం సాధించింది. మధ్యప్రదేశ్ వెర్సెస్ పంజాబ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో మధ్యప్రదేశ్ 4-0తో విజయం సాధించింది. హర్యానా వెర్సెస్ ఉత్తర ప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచు 1-1 స్కోర్‌తో డ్రాగా ముగిసింది. జార ండ్ వెర్సెస్ ఛత్తీస్‌గఢ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో జార ండ్ 7-1తో విజయం సాధించింది. ఒడిశా వెర్సెస్ మహారాష్ట్ర జట్ల మధ్య జరిగిన మ్యాచులో మహారాష్ట్ర 2-1తో విజయం సాధించింది. రాష్ట్ర హాకీ సంఘ కార్యదర్శి హర్షవర్ధన్, సంయుక్త కార్యదర్శి వి రవిరాజు, కోశాధికారి పి.తామస్ పీటర్, భవాని శంకర్ మ్యాచ్లను పర్యవేక్షించారు.

# యుద్ధ ప్రాతిపదికన ఉప్పల్ చిల్కానగర్ ప్రధాన రహదారి కల్వర్టు పనులు పూర్తి చేస్తాం కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 8 (నిజం చెబుతాం) ఉప్పల్ చిల్కానగర్ ప్రధాన రహదారి లో 17 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం కార్పోరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని, బాక్స్ డ్రైన్ పనులను త్వరతగతిన పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఉప్పల్ నుండి చిల్కానగర్ నుండి ఎక్కువ మంది ప్రజలు ఉపయోగించే రోడ్డు కాబట్టి వేరే



ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ఇది ప్రధాన రహదారి కాబట్టి అధికారులు దీనిపై అధిక చొరవ చూపి వీలైనంత తొందరలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, షఫీ, గడ్డ బాలు బంటి గౌడ్ వర్క్ ఇన్స్పెక్టర్ కేదార మొదలగు వారు పాల్గొన్నారు.

# సూత్రధారులనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేసిన హెూంమంత్రి

తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అనుచరుల ఆగడాలు శృతిమించిపోతున్నాయి. భూమన ప్రధాన అనుచరుడు చైతన్య యాదవ్ ఇటీవల ఓ వ్యక్తిపై దాడి చేయడం సంచలనంగా మారింది. కార్ డెకార్స్ కు సంబంధించిన దుకాణం తనకివ్వాలని చైతన్య యాదవ్ ఈ దాడికి పాల్పడ్డాడు. తాజాగా భూమన అనుచరుడు, వైసీపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి ఓ గిరిజన యువకుడిపై దాడి చేశాడు. తిరుపతిలో శ్రీనివాసం వసతిగృహం ముందు ఉన్న దుకాణం కాంట్రాక్టు తనకు రాసివ్వాలంటూ బాధితుడిని నిర్బంధించాడు.

# కాప్రా డివిజన్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 8 (నిజం చెబుతాం)కాప్రా డివిజన్ పరిధి లో అధికారులతో కలిసి జరుగుతున్న అభివృద్ధి పనులను అలాగే ఒక కోటి 20 లక్షల రూపాయలతో ఎల్లారెడ్డి గూడ లో నిర్మాణం అవుతున్న స్టోర్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను అలాగేజనప్రియ కట్ట మైసమ్మ రోడ్ పూర్తిగా దెబ్బ తినడంతో ఆ దారిని ఉపయోగించే ప్రజలు ఇబ్బందులకు లోనవుతున్నారు ఎన్ ఆర్ ఐ కాలనీ లో 56 లక్షల రూపాయలతో నిర్మాణం అవుతున్న సి సి రోడ్ పనులను 40 లక్షల రూపాయలతో సాకేత్ కాలనీ %+శీయిశీ% నిర్మాణం అవుతున్న స్టోర్మ్ వాటర్ డ్రైన్ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాఖీ వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్...





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 8 ( నిజం చెబుతాం )మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని బ్రహ్మకుమారీస్ రాజయోగ ధ్యాన కేంద్రం ఇంఛార్జి బి.కె.సునీతా దీదీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక రాఖీ వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ వేడుకల్లో కాలనీవాసులను ఉద్దేశిస్తూ ప్రభుదాస్ మాట్లాడుతూ ధ్యానకేంద్రం సమాజానికి అందిస్తున్న సేవలు ప్రసంశనీయమన్నారు. రాఖీ సంప్రదాయం సమాజంలో అనుబంధాలను పదిలంగా నిలుపుతూ, అందరి మధ్య సోదర భావాన్ని, సామరస్యతను పెంపొందిస్తుందని అన్నారు. కాలనీ వాసులందరికీ రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ఆర్సీ 6వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్‌రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఆగస్టు 8 (నిజం చెబుతాం) సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ 5వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గౌరవ అతిథులుగా కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుక ప్రారంభించారు. ఈ సందర్బంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ– కాంగ్రెస్ యువనాయకులు– సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీహరి ఒక్కరుగా ప్రారంభించి కార్పొరేట్ స్థాయిలో సంస్థను అభివృద్ధికి తీసుకొచ్చి 6వ వార్షికోత్సవ వేడుకను నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు . స్టార్టప్ సంస్థను స్థాపించాలనే నేటి తరం యువతకు శ్రీహరి మార్గదర్శకులు అని అభినందించారు .విద్యావంతులైన యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ప్రయత్నిస్తూనే స్టార్టప్ కంపెనీలు , స్వయం ఉపాధి సంస్థలను స్థాపించాలని కోరారు .కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ ఎస్ఆర్ సి సీఈఓ తన్నీరు శ్రీహరి స్థానిక విద్యావంతులు ఎస్ ఆర్ సి సంస్థను స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించడం యువతకు స్ఫూర్తిదాయకులని అభినందించారు. తాను ఉపాధి కల్పిస్తూ 70మంది ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్,మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ , లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి శివరామ కృష్ణ, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొబ్బనూరి నాగశేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు–ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు శ్రీ కొత్త అంజిరెడ్డి,సిపిఎం నాయకులు కురునెల్లి వెంకట్, ఎం పి యు పి ఎస్ కాప్రా ప్రధానోపాధ్యాయులు వి రామ్ రెడ్డి అతిథులుగా హాజరై ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, బాబురావు,కొబ్బనూరి నాగరాజు శ్రీధర్ రెడ్డి,సంతోష్ చారి, జి సత్యనారాయణ, తోట కూర శ్రీకాంత్, మూర్తూజా,బాలయ్య, ప్రదీప్ ,అహ్మద్,ఆకుల సంతోష్, మనోజ్ కుమార్, కనకరాజు ,హరి , విజయ్, దయ తదితరులు స్థానిక నాయకులు ఎన్ మహేష్, సత్తయ్య, సత్యనారాయణ, కుమార్, రామకృష్ణ తదితరులు మరియు ఎస్ ఆర్ సి ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి...

## - భూమిపుత్ర సొసైటీ సభ్యులు

చర్ల ఆగస్టు 7 (నిజం చెపుతాం) గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని వెలుగులోకి తెచ్చిన వార్తా కథనాలను తప్పుడు కథనాలని అనడం దుర్మార్గమని చర్ల మండలం మొగళ్ళపల్లి గ్రామానికి చెందిన భూమిపుత్ర గిరిజన మహిళా సొసైటీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు.మీడియాలో కథనాలు వచ్చిన తర్వాతనే సొసైటీకి సంబంధించిన పుస్తకాలను రేజింగ్ కాంట్రాక్టర్ కమిటీ సభ్యులకు ఇచ్చారని వారన్నారు.ఇసుక రీచ్ మంజూరు అవడానికి రేజింగ్ కాంట్రాక్టర్ కోట్లు ఖర్చు పెట్టారని అందువల్లనే పుస్తకాలు ఆయన దగ్గర ఉంచాడని సొసైటీ అధ్యక్షురాలు తమతో గొడవ పడడం నిజం కాదా,ఆ. గొడవ పోలీస్ స్టేషన్ వరకూ చేరడం నిజం కాదా అని వారు ప్రశ్నించారు.గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరగవలసిన విచారణ రేజింగ్ కాంట్రాక్టర్ ఇంటి వద్ద జరగిన విషయం అబద్దమా, అధికారులు కూడా రేజింగ్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై తమను అన్యాయం చేస్తూ తమకు అనుకూలంగా ఉన్న పత్రికలలో అన్యాయం చేస్తున్న వ్యక్తిని అందరి వాడు అని డబ్బులిచ్చి కథనాలు రాయించుకున్నారని మండిపడ్డారు.అక్రమాలు చేసే వ్యక్తులను ఆహా ఓహో అంటూ రాసే వారు గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని తమ



పత్రికల్లో ఎందుకు రాయరని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు సైతం పారదర్శకంగా వ్యవహరించడం లేదని ఈ సందర్భంగా ఆరోపించారు భూమిపుత్ర సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అక్రమాలకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని జిల్లా కలెక్టర్ భద్రాచలం ఐటిడిఏ పిఓ తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ మరియు పాత్రికేయులందరి సమక్షంలో బహిరంగ విచారణకు మేము సిద్ధం అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు . చర్ల మండలంతో పాటు భద్రాచలం డివిజన్ లో ఉన్న పాత్రికేయులందరూ మొగళ్ళపల్లి వచ్చి వివరాలు తెలుసుకొని తమకు జరిగిన అన్యాయాన్ని బహిర్గత పరచాలని కోరారు.

# ఢిల్లీలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 8 (నిజం చెబుతాం)తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఉద్యమానికి మద్దతుగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, రాము గౌడ్, శ్రీకాంత్ ఢిల్లీలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా నాయకులు పార్టీ శ్రేణుల ఐక్యత, ఉద్యమ విజయంపై మంతనాలు జరిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి సృష్టిస్తున్నాయని, బీసీలకు న్యాయం జరగాల్సిన సమయం ఆసన్నమైందని వారు అభిప్రాయపడ్డారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తూ, ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి



ఒక్కరూ భాగస్వాములు అయ్యారని పేర్కొన్నారు . ఈ సందర్భంగా నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సెల్ఫీ దిగారు.

# రేషన్ కార్డులు పంపిణీ

హుజూర్నగర్ రూరల్, ఆగస్టు 5, నిజం చెపుతాం: మండల పరిధిలోని వేపల సింగారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డులను కూడా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముడె%శీ% గోపి రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ మాజీ ఉపసర్పంచ్ బూసిపల్లి మల్లారెడ్డి , గ్రామ కార్యదర్శి ప్రవీణ్ , బిల్ కలెక్టర్ మంగమ్మ, కామళ్ల ఆనంద్ , గ్రామ పెద్దకాపు గుజ్జుల పిచ్చి రెడ్డి, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కేటీఆర్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన మరబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, ఆగష్టు 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లోని సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ నా కుమారుడు మారబోయిన భౌమిక్ యాదవ్ జాతీయ గ్రాప్లింగ్ రెస్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం, మరియు కుమార్తె మారబోయిన మోక్షిత జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మరియు కుకట్పల్లి ఎమ్మెల్యే మాధవరామ కృష్ణారావు తమ నందీనగర్ నివాసంలో ఈ రోజు ప్రత్యేకంగా ఆశీర్వదించారు. కేటీఆర్ మాట్లాడుతూ "ఈ యువ క్రీడాకారుల విజయాలు తెలంగాణ యువతకు ప్రేరణ. వారి క్రీడా వృత్తిని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను." మాధవరావు "ఇద్దరు సోదరులు జాతీయ స్థాయిలో స్వర్ణం



సాధించడం తెలంగాణ క్రీడా వికాసానికి నిదర్శనం." మీ, మారబోయిన రవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం.

# కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఆగష్టు 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి అని రవీందర్ యాదవ్ కు తెలిపిన కేటీఆర్, కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి, కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆగం. శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ ధ్వజం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని శేరిలింగంపల్లి యువనేత రవీందర్. గురువారం నందినగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని పరిస్థితులను కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లినట్లుగా రవీందర్ యాదవ్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు.



పార్టీ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం అని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నాను అని వివరించారు. ఈ సందర్బంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కేటీఆర్ మంత్రిగా ఉన్నపుడు జరిగిన అభివృద్ధి తప్పితే హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు అన్నారు. కనీసం హైదరాబాద్ జిల్లాకు మంత్రి కూడా లేదు అన్నారు. పేదల కోసం పని చేసిన పార్టీ బీ ఆర్ ఎస్ మాత్రమే అని, కమిషన్ ల కోసం కాంగ్రెస్ నేతలు పాకులాడుతున్నారు అని ఆరోపించారు. కెసిఆర్ పై కుట్ర పూరితంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహారిస్తుంది అని మండిపడ్డారు. తెలంగాణ కోసం నిరంతరం శ్రమించన నేత కెసిఆర్ అని కొనియాడారు. రానుంది బీఆర్ఎస్ ప్రభుత్వంమే నని ధీమా వ్యక్తం చేశారు.

# ఢిల్లీ జంతర్ మంతర్‌లో "వన్ వాయిస్- వన్ విజన్- యునైటెడ్ బీసీ" ధ్వనితో భారీ మహా ధర్నా!

శేర్లింగంపల్లి ఆగస్టు 07 గురువారం( నిజం చెపుతాం న్యూస్ )టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో,సీఎం శ్రీ రేవంత్ రెడ్డి ఆహ్వానంతో ఈ రోజు ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద 42% బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జరిగిన "పోరుభాట" మహాధర్నాలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్ ,ఏఐసీసీ సభ్యులు శ్రీ మధు యాష్కీ గౌడ్ ,ఇతర మంత్రులు,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్‌లు,నియోజకవర్గం ఇంచార్జులు,బీసీ సంఘాల నాయకులు,ఇండియా కూటమి పార్టీ నాయకులు,గౌరవ కార్పొరేటర్లు,ఇతర ప్రజాప్రతినిధులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి



జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి దీక్షకు మహోన్నత మద్దతు ప్రకటించారు.

# పూలకు గిరాకీ తగిలింది..

## -దుకాణాల వద్ద మహిళల సందడి..

చర్ల ఆగస్ట్ 7 (నిజం చెపుతాం) 8న శుక్రవారం జరగనున్న వరలక్ష్మి వ్రతం సందర్భంగా ముందుగానే మహిళలు పూల. పండ్ల దుకాణాల



వద్ద మహిళల సందడి కనిపించింది. వరలక్ష్మీ పూజ కార్యక్రమానికి కావలసిన రకరకాల పూలు పండ్లు. తమలపాకులు. కొనే కార్యక్రమంలో మహిళలు నిమగ్నమయ్యారు. దీంతో పూల పండ్ల దుకాణాల వ్యాపారులకు గిరాకీ వచ్చింది.

# టి.ఆర్.ఎస్ (డీ) పార్టీ భవిష్యత్ కార్యాచరణ

**- రాష్ట్ర అధ్యక్షులు: నరాల సత్యనారాయణ**




భద్రాచలం ఆగస్టు 7 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టిఆర్ఎస్ ( డి) పార్టీ భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు తల్లి లేదా తండ్రి భార్య లేదా భర్త కొడుకు లేదా కుమార్తె అందర్నీ ఒకే వేదిక మీదకు తీసుకొని వస్తున్నాం తెలంగాణ ఉద్యమంలో జైలు పాలైన కేసులైన ఉద్యమకారులను గుర్తించి వారిని కూడా ఒకే వేదిక మీదకు తీసుకొని వస్తున్నాం తెలంగాణ అమరవీరుల కుటుంబాలను మరియు తెలంగాణ ఉద్యమకారులను ఏకీకృతం చేసి తెలంగాణ ఉద్యమంలో వారు పోషించిన పాత్రను తెలియజేస్తూ టిఆర్ఎస్ (డి) పార్టీ వారి పక్షాన నిలబడుతుంది.పోరాడుతుందితెలంగాణఅమరులకుటుంబాలతో,తెలంగాణ ఉద్యమకారులతో మొట్టమొదటి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. తెలంగాణ రక్షణ సమితి పార్టీ వారికి ఏ విధంగా భవిష్యత్తులో అండగా ఉండబోతుందో తెలియజేస్తాం టిఆర్ఎస్ (డి)లో కష్టపడి, పార్టీ యే ప్రాణంగా పనిచేసే నాయకులను గుర్తించి పార్టీలో వారి స్థానాన్ని సుస్థిరం చేయడంతో పాటు భవిష్యత్తులో పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించేటట్లుగా తయారు చేస్తాం. వారిని పార్టీలో తిరుగులేని అగ్ర నాయకులుగా తయారు చేస్తాంవిద్యార్థులను, మహిళలను, యువతను మూడు భాగాలుగా విభజించి విద్యార్థి విభాగంతో పాటు, మహిళా విభాగముతో పాటు, యువజన విభాగాన్ని పటిష్టం చేస్తాం.గ్రామాలలో పార్టీ నిర్మాణపరంగా రైతు చైతన్య సదస్సులను ఏర్పాటు చేస్తాం. రైతు చైతన్య సదస్సులను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ యొక్క పటిష్టత అనేది బూత్ లెవెల్ కమిటీలకు వెళ్లేటట్లుగా ప్రణాళిక చేస్తాం.నిరుద్యోగ యువకులతో నిరుద్యోగ జేఏసీ ని ఏర్పాటు చేస్తాం. నిరుద్యోగ యువకులకు ఉపాధిని కల్పించే విధంగా టిఆర్ఎస్ ( డి) ఏ విధంగా ప్రయత్నం చేస్తుందో తెలియజేస్తాంవికలాంగుల జేఏసీ ని ఏర్పాటు చేస్తాం. తెలంగాణలో ఉన్న వికలాంగులతో సమావేశాలను ఏర్పాటు చేసి వారిని కూడా ఏకీకృతం చేస్తాం.కాకతీయ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని యూనివర్సిటీ కేంద్రాలను సందర్శించి విద్యార్థి సంఘాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తాంతెలంగాణ మేధావులు అదేవిధంగా అధ్యాపకులు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో పనిచేసే లక్షలాది మందిని ఏకీకృతం చేసే దిశగా అడుగులు వేస్తాం టిఆర్ఎస్ (డి) బలోపేతం అయ్యేందుకు పార్టీకి అనుబంధంగా1.యువజన సంఘాలు2.విద్యార్థి సంఘాలు 3.మహిళా సంఘాలు4. నిరుద్యోగ జేఏసీ5.రైతుఐక్యవేదిక 6.వికలాంగుల జేఏసీ7.బి సి జేఏసీ8.ఎస్సీ జేఏసీ. 9.ఎస్టీ జేఏసీ10. మైనారిటీ జేఏసీలను ఏర్పాటు చేస్తాం. పార్టీ నిర్మాణంలో భాగంగా సకల జనులను ఏకత్రాటిపైకి నడిపించి తెలంగాణలో తిరుగులేని విధంగా టిఆర్ఎస్ (డి) పార్టీని బలోపేతం చేస్తాం. టిఆర్ఎస్ (డి )పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తుంది. తెలంగాణ సకల జనుల కోసం రాజీలేని పోరాటం చేస్తూ నిరంతర ప్రయాణం సాగిస్తూ పార్టీ నిర్మాణాన్ని గ్రామ గ్రామానికి తీసుకొని పోతాం.పార్టీని బలోపేతం చేస్తాం.

# టీఎంజెఎఫ్ మండల అధ్యక్షుడిగా జేరిపోతుల రాంకుమార్ నియామకం

**- రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన రామ్ కుమార్**



నాగారం ఆగస్టు 07.నిజం చెపుతాంజర్నలిస్టు రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమాల ద్వారా రావలసిన హక్కులకై పోరాడుతున్న(టీఎంజెఎఫ్) తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం పోరాటాలు చేస్తున్నది.ఆ సంఘము తిరుమలగిరి మున్సిపాలిటీ,మండల అధ్యక్షుడిగా జేరిపోతుల రాంకుమార్ మరియు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ని నియమించడం జరిగిందని టీఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు చింత ప్రవీణ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ కు,రాష్ట్ర కమిటీ సభ్యులకు జేరిపోతుల రామ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.నాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు జర్నలిస్టులకు ఎదురయ్యే సమస్యలపై రాష్ట్ర కమిటీ ఆదేశాలనుసారం తన వంతు సహకారంతో ఉద్యమిస్తానని రామ్ కుమార్ తెలిపారు

# కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ దిమ్మెల నిర్మాణాలు

**- బిజెపి రాష్ట్ర నాయకులు మల్లె బోయిన డాక్టర్:అంజి యాదవ్ -**

కోదాడ,ఆగస్టు 07 ( నిజం చెపుతాం )భారతీయ జనతా పార్టీ జెండా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఎగరాలని ఉద్దేశంతో ప్రతి మండలం ప్రతి గ్రామ గ్రామాన కోదాడ బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్. మల్లెబోయిన అంజి యాదవ్ వారి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ దిమ్మెలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మల్లెబోయిన వెంకటేష్ యాదవ్, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట సతీష్, మాజీ సర్పంచ్ చిలకమూడి విశ్వేశ్వరరావు లు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ కంపెనీ కార్యక్రమం

హుజూర్ నగర్ ఆగస్టు 7 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణం రెండో వార్డు మల్లన్న నగరుకు చెందిన జక్కుల శ్రీకాంత్ కొన్ని నెలల క్రితం అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకోని అనంతరం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో వారికి రూ 28,500 చెక్కు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, ఉపాధ్యక్షులు %c% సోషల్ మీడియా కోడి ఉపేందర్ యాదవ్.ఒకటో వార్డ్ ఇంచార్జ్ అనీఫలు అందజేయడం జరిగినది



# పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ సంబరాలు !!

జన్నారం,ఆగస్టు 07,(నిజం చెపుతాం న్యూస్) మండల కేంద్రంలోని గ్రామాల్లో అన్న చెల్లెల అనుబంధానికి రాఖీ కట్టే అపురూపమైన పండుగ రక్షాబంధన్ అని కవ్వాల్ గ్రామ బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులు రంగు రాకేష్,నవీన్ దాసండ్ల తెలియజేశారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా ముందస్తుగా కొత్తపేట మరియు కవ్వాల్ గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు వారు నిర్వహించారు.అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు.రక్తం పంచుకొని తోడబుట్టకపోయినా,ఎల్లప్పుడూ అందరూ కలిసి మెలిసి ఉండాలని ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కవ్వాల్ గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు రంగు రాకేష్,మండల బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ దాసండ్ల,ఉల్లి పవన్,కురుమ ఉదయ్,భోజనపు వెంకటేష్,వేల్పుల ప్రవీణ్,కురుమ సందీప్,జానే అజయ్, పొడేటి వెంకటేష్,కొత్తపేట మరియు కవ్వాల్ పాఠశాలల యొక్క ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..



# ఘనంగా టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం


హుజూర్ నగర్ ఆగస్టు 8 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హుజూర్నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి టిఎస్ యుటిఎఫ్ కృషి చేస్తుందని, సంవత్సరాలు పాటుగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .పోరాట మార్గమే ఎజెండాగా పనిచేసే టిఎస్ యుటిఎఫ్ సంఘానికి సభ్యత్వాన్ని ఇచ్చి సంఘ బలోపేతానికి తోడ్పాటు ఇవ్వడం ఉపాధ్యాయ ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం అన్నారు.ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల నుండి అనూహ్య స్పందన లభించిందని,మొదటి రోజునే అన్ని పాఠశాలలు సందర్శించి అత్యధిక సభ్యత్వాలు రాయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జెట్టి కమల మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి, వడ్డానపు రామకృష్ణ,సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్,చిక్కుళ్ళ గోవింద్,శ్రీనివాస్ రెడ్డి,ఇందిరాల జ్యోతి,బానోతు శ్రీను,సైదులు, ప్రభాకర్ రెడ్డి,అజయ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం మొదటి వార్షికోత్సవం.

**- 9 /7/ 2025 / శనివారం అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించబడును.**

నేరేడుచర్ల, ఆగస్టు 7/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల లోని శ్రీ ధర్మశాస్త్ర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మొదటి వార్షికోత్సవం ఈనెల "తొమ్మిదవ" తేదీన అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వేద పండితులు నిర్ణయించారు గురువారం సమావేశంలో తెలిపారు కావున ఆలయ నిర్మాణ దాతలు పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు అయ్యప్ప స్వామిభక్తులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించ ప్రార్థన. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కలదు. ఉదయం 8 గంటల నుంచి పూజ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి భక్తులందరూ హాజరుకావాలని కోరుచున్నాముఃశ్రీధర్మశాస్త్ర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు నేరేడుచర్ల వారుతెలిపారు.



# విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాల గోడ పోస్టర్ ఆవిష్కరణ

పాలకవీడు ఆగస్టు 7 నిజం చెపుతాం న్యూస్ పాలక వీడు మండలం మూసి ఒడ్డు సింగారం లో కంఠమహేశ్వర సురమాంబ గుడి ముందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జై గౌడ్ సంఘం జాతీయ ఉప అధ్యక్షులు నారగోని శంకర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ గోడ పోస్టర్ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ కళ్ళు గీస్తే ఏమొస్తుంది కొడితే గోల్కొండ కిల్లాని కొట్టాల నే లక్ష్యంతో కేవలం 12 మంది సైన్యంతో మొదలుపెట్టి 12వేల సైన్యాన్ని తయారు చేసుకొని మొగలుల సామ్రాజ్యాన్ని అష్టగతం చేసుకొని గోల్కొండ కిల్లని 7 నర నెలల పాటు ఏలి 21 కోటలన్ని కట్టించి ఘనత సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ అని కొనియాడారు జై గౌడ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తారీకున హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న మన్నారు నీ ఉత్సవాలకి అన్ని రాష్ట్రాల గౌడ ప్రజా ప్రతినిధుల తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు గౌడ బంధువులందరూ తప్పకుండాహాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ జై గౌడ్ సంఘం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు రామకృష్ణ గౌడ్ జై గౌడ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్ జై గౌడ సంఘం హుజూర్నగర్ టౌన్ యూత్ అధ్యక్షులు నారగోని రఘురామకృష్ణ గౌడ్ నేరేడుచర్ల మండలయూత్ అధ్యక్షులు కాసాని నాగరాజు గౌడ్ పెద్ద గౌడు కాకునూరి సైదులు గౌడ్ రావుల కోటయ్య గౌడ్ రావుల కొండల గౌడ్ పులి వెంకన్న గౌడ్ కందిమల్ల కోటయ్య గౌడ్ చిత్రలూరి సోమరాజుగౌడ్ అంతటి సతీష్ గౌడ్ పాల్గొన్నారు



# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

నేరేడుచర్ల, ఆగస్టు 7/నిజం చెపుతాం న్యూస్ నేరేడుచర్ల %c%పాలకీడు మండల ఉపాధ్యాయులు కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం నులి పురుగుల నివారణ శిక్షణ కార్యక్రమం నిర్వహించనైనది .ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ పూస్న నాగినిహమాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జరగబోయే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం లో భాగంగా రెండు మండలాల లోని 54 పాఠశాలలు, 85 69 మంది పాఠశాల పిల్లలు, 38 అంగన్వాడీలలోని 1135 మంది పిల్లలు అందరికీ మధ్యాహ్న భోజన అనంతరం2 నుండి 19 సం.ల పిల్లకు 400 మిల్లీ గ్రాముల (%వీ)హహో%1 మాత్ర ఈ మాత్రలు వేయవలసిందిగా కోరనైనది . ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, సిహెచ్ఓహల్హాది శ్రీనివాస్, సూపర్ వైజర్ ధనమ్మ, ఉపాధ్యాయుల పాల్గొన్నారు..



# వాసవి వనిత క్లబ్ మహిళలు సమావేశం

**- జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, ఆగస్టు 7( నిజం చెపుతాం న్యూస్ ):వాసవి వనిత క్లబ్హోస్ట్ క్ - వి - 104 ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మిహోఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే సెలబ్రేషన్స్ యూనివర్సల్ బేకరీలో జరుపుకున్నాము ఫ్రెండ్షిప్ డే సందర్భంగా కేక్ కట్ చేసాము తంబోలా గేమ్స్ ఆటలు పాటలు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకున్నాము తంబోలా గేమ్ లో గెలుపొందిన వారికిహహబహుమతులు ఇచ్చాము ఈ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ఒకరికొకరు అందరూ కలిసి ఫ్రెండ్షిప్ డే విషెస్ తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ పిఆర్ఓ గరిణె అరుణకుమారి, వాసవి మాత పారాయణం డిస్ట్రిక్ ఇంచార్జ్ కందిబండ వాసంతి, వనితా క్లబ్ ప్రెసిడెంట్ గారిణె జ్యోతి, వనిత క్లబ్ సెక్రటరీ చెరుకు కవిత, ఫాస్ట్ ప్రెసిడెంట్ నర్మద, పోలిశెట్టి సంధ్య, కొత్త పద్మ, గరిణె రాధిక, కందిబండ రజని, గొల్ల సద్గుణ,చందా మాధవి, వీరమల్ల రాజ్యలక్ష్మి, నోముల మాధవి, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి, గొల్ల పద్మ, నోముల మాధవి, సుజాత, కృష్ణవేణి, వనజ, రంగనాయకమ్మ తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా మండలలో ముత్యాలమ్మ బోనాల సంబరాలు

నాగారం ఆగస్టు 07. నిజం చెపుతాం నాగారం మండలంలో ని అన్ని గ్రామాలలో గురువారం ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద మహిళలు అమ్మవారి కి సమర్పించే బోనం ఎత్తుకొని గుడి వద్దకు చేరుకొని మొక్కులను చెల్లించుకొని, సుఖసంతోషాలతో , పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో బాగా ఉండాలని, దీవించండి అని అమ్మవారిని వేడుకున్నారు.అదే విధంగా పురుషులు కొంతమంది దంపతులు చేరుకున్న కుటుంబ సమేతంగా విచ్చేసి కోళ్ళు, గొర్రెపోతుల సమర్పించడం అమ్మవారిని దర్శించు కున్నారు. కరువు నుండి కాపాడడానికి ఎడ్ల బండి గుడి చుట్టూ తిప్పి అమ్మవారినీ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల,మహిళా సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు

